శత చిత్రమాలిక

(చిత్ర బంధ కవిత్వము)

రచన: మంత్రవాది వీర వెంకట సత్యనారాయణ

నామము: *శతచిత్ర మాలిక*

అంశము: *చిత్రబంధ కవిత్వము*

ప్రథమ ముద్రణ: *శార్వరినామ సంవత్సర పౌష్య శుద్ధ పాడ్యమి, గురువారము*
మకర సంక్రాంతి(14.01.2021)

ప్రతులు: **500**

ముఖచిత్రము: *శనగల సీతామహాలక్ష్మీ, హైదరాబాద్*

వెల: ***రూ.90/-లు***

ప్రచురణ: *"అనంతఛ్ఛందము" - 17*

సర్వహక్కులు: *రచయితవి*

ముద్రాపకులు: *విఘ్నేశ్వర ఆర్ట్ ప్రింటర్సు, హైదరాబాద్*
9912277341, 8885077341

ప్రతులుకు:
మంత్రవాది వీర వెంకట సత్యనారాయణ
16-31-63/7, 11 వ లైను బాలాజీ నగర్
పాత గుంటూరు-522 001
గుంటూరు జిల్లా, ఆం.ప్ర.
గతిశీల: 8121499695

సమర్పణం

మా చిరు ప్రాయంలోనే మాఇంటి కరుదెంచి మెట్టినింట అత్తమామలను తలిదండ్రులుగా గౌరవించి, ఏవిధమైన లోటు రాకుండా చూసుకొని, ఆడ పిల్లలను అక్కున జేర్చుకొని, చిన్నపిల్లల మైన మాపై అనిర్వచనీయమైన ప్రేమాప్యాయతలను పంచి హరి సాన్నిధ్యం చేరిన మాతృ సమానురాలు మా వదిన గారు కీ॥శే॥

శ్రీమతి మంత్రవాది వైదేహి గారికి ప్రణమిల్లుచూ ఈ చిరు పొత్తమును భక్తితో సమర్పించు కొనుచున్నాడను.

-రచయిత

"సాహితీబంధు" తోపెల్ల బాలసుబ్రహ్మణ్య శర్మ
తెలుగు వ్యాకరణ, ఛందోపాధ్యాయులు
"అనంతచ్ఛందం" వాట్సాప్ సమూహ వ్యవస్థాపక
నిర్వహకులు, మాధవపట్నం, తూ.గో.జిల్లా.
కరవాణి:9346676049.

మున్నుడి

చిరంజీవి మంత్రవాది సునిశిత బుద్ధి, కళలపై ఎంతో మక్కువ, మాతృ భాషాభిమానము గలవాడు. ***పొన్నాడవారి పున్నాగవనం*** అనే ముఖ పుస్తకము లో ప్రప్రథమంగా నే కేవలం పాదాక్షరనియమంగా నిర్వహిస్తున్న వచనకవితా సమస్యాపూరణలో సవ్యసాచిలా పూరణలు చేసేవాడు. ఒక్కొక్క రోజు నలభై పైబడి కూడా చేసేవాడు. ఆ వాక్యనిర్మాణము పద ప్రయోగము చూసి నా కశ్చర్యం వేసి "నాయనా! నీ దృష్టి పద్యం వైపు మళ్ళించి వ్రాయవచ్చు కదా!" అంటే, "పద్యం వ్రాయాలనే కోరిక బలంగా ఉందండీ! కాని, ఎలా వ్రాయాలో తెలియదు. నేర్పేవారు లేరు" అంటే, "నే ఉన్నా" అన్నా! అదీ అతనిలోగల శక్తిని గ్రహిస్తే, ఆసక్తితో నావద్ద చేరాడు. అనతి కాలంలోనే తొమ్మిది శతకాలు వ్రాసాడు. చిత్రబంధ, గర్భ కవిత్వాలను నేర్పితే అల్లుకుపోయి స్వతంత్రంగా ఎన్నో నిర్మించాడు. కేవలం రెండు నెలల కాలం లోనే ఈ ***శతచిత్రమాలిక*** *ను నిర్మించాడు. బంధ,* గర్భ కవిత్వానికి ప్రతిభ ***తో*** *పాటు* దీక్ష పట్టుదల కూడా చాల అవసరం. అవి ఇతనిలో పుష్కలంగా ఉన్నాయనడానికి ఈ గ్రంథమే నిదర్శనం. పద్య కవిత్వంలో అన్ని రకముల ప్రక్రియలను కవి అన్నవాడు చెయ్యాలనే నా ఆశయాన్ని నిలబెడుతున్న నాకు అత్యంత ప్రియ శిష్యుడు చిరంజీవి మంత్రవాది. వినయగుణ సంపన్నుడు, నిరాడంబరుడు, పెద్దల యెడ విధేయుడు, చదువరి, వృత్తిపరంగా న్యాయవాది. అందుచేతనే శార దానుగ్రహ పాత్రుడైనాడు. ఈ చిరంజీవి కలము నుండి ప్రబంధములను జాలువారేలా శారదాంబ అనుగ్రహించాలని కోరుచూ చిరంజీవి మంత్రవాది కి ఆశిషములు అమందానంద కందళిత హృదయారవింద చిత్తుడనై అంద జేయుచున్నాను.

-తోపెల్ల బాలసుబ్రహ్మణ్య శర్మ

శ్రీమాన్ వైద్యం వేంకటేశ్వరాచార్యులు

సాహిత్య పరిశోధక రత్న , సహజ సుకవి

కర్నూలు, చరవాణి: 9989679681

ది.29.01.2021

బంధకవిత్వం అంటే:

ఆత్మ అక్షరం, శరీరం ఒక చిత్తరువు బొమ్మ. ఇలాంటి అక్షర చిత్ర బంధాలను భగవానుడు విశ్వ మహా చిత్రకావ్యంలో అసంఖ్యాకంగా రచించాడు. విశ్వమంతటా వ్యాపించినవాడు విష్ణువు.(సర్వం వ్యాప్నోతీతి విష్ణుః). అందుకే 'సహస్రనామం' లో విశ్వంవిష్ణుః అనే నామాలు మొట్ట మొదట చోటు చేసుకున్నాయి. అంతటా వ్యాపించిన వానికి ప్రత్యేకించి ఒక ఆకారం లేదన్నమాట. నిరాకారమైన దైవాన్ని కూడ భక్తితో సుందరా కారంగా "బంధించడం" బాగా తెలుసు భారతీయులకు.

ఖేదాలన్నిటికీ కారణం భవ"బంధాలే" అయితే, సాహిత్యంలో మాత్రం విద్వాంసులకు అద్భుతరసాన్ని ఆవిష్కరించి మోదాన్ని కూర్చేది "చిత్ర బంధాలే"

చిత్రబంధ కవిత్వం అంటే ఏమిటో తెలుసుకుందాం-

పూర్వాలంకారికులు చిత్రబంధాలను గురించి తమ సంస్కృత గ్రంధాలలో చాలామంది చెప్పినారు. వారిలో కొందరు చెప్పిన వాక్యాలు-

ఆచార్య రుయ్యక:- 'వర్ణానాం ఖడ్గాద్యాకృతిహేతుత్వే చిత్రమ్'(అలంకార సర్వస్వం -10).

ఆచార్య జయదేవ:- 'కావ్య విత్తవరైశ్చిత్రం ఖడ్గబంధాది లక్ష్యతే'(చంద్రా లోకః 5-9)

ఆచార్య విద్యానాథ:- 'వార్ణానామథ పద్మాద్యాకృతి హేతుత్వ ముచ్యతే చిత్రమ్'(ఏకావలీ)

ఆచార్య విశ్వనాథ:- 'పద్మాద్యాకార హేతుత్వే వర్ణానాం చిత్రముచ్యతే' (సాహిత్యదర్పణం10-13)

శ్లో॥ అనేకధా వృత్తవర్ణ విన్యాసైః శిల్ప కల్పనా।
తత్త త్ప్రసిద్ధ వస్తూనాం బంధ ఇత్యభిధీయతే॥(అగ్నిపురాణం334,35,36)

శ్లో॥ భంగ్యంతర కృత తత్క్రమ వర్ణ నిమిత్తాని వస్తు రూపాణి।
సాంకాని విచిత్రాణిచ రచ్యంతే యత్రతచ్ఛిత్రమ్(రుద్రట 5-1)

శ్లో॥ చిత్రంతు నియమన్యాసో వర్ణనా మీప్సిత క్రమం।

స్వర వర్ణ గతిస్థాన బంధ హారాది బంధనాత్॥(రసార్ణవాలంకార 3-52)

యస్మిన్కస్మిన్ చిత్రే బంధితం కవిత్వం(సప్తమీ తత్పురుష కర్మధారయం) బంధేన యుక్తం కవిత్వం అని చెపితే మధ్యమ పదలోప కర్మధారయం.

సుప్రసిద్ధ చరిత్ర పరిశోధకులు యం.కృష్ణమాచారియర్ గారు:-

Bandha is the name given to verses in which the letters arranged in the form of sword, car, serpent etc. అని చెప్పినారు.
(Hiostory of classical sanskrit literature-p.375)

తెలుగు-ఇంగ్లీషు బ్రౌణ్య నిఘంటువులో -

బధకవనము, బంధ కవిత్వము=A Poem composed in fantastic form; either in shape of a sword (ఖడ్గబంధం) or a serpent (నాగబంధం)

బంధం: a kind of poetical composition. కావ్య రచనా విశేషము

చిత్రబంధాల గురించి పరిశోధించిన మహా పండిత పరిశోధకులు *వి. బాలసుబ్రమణియన్* గారు 'చిత్రబంధ' శబ్దాలను ఇలా వివరించినారు--

Chitrabandha means a verse inscribed a picture according to specific rules.

'బంధం' అనే శబ్దానికి అనేక అర్థాలు ఉన్నాయి. వాటిలో పది అర్థాలు ఇలా ఉన్నాయి. వాటి ఆర్థాలను బంధ కవిత్వంతో సమన్వయించి చూద్దాం.

1. బంధం=కట్టు, నిబంధనం....**ి**పద్యాన్ని ఆకారంగా నిబంధించడం
2. బంధం=సూత్రం, తాడు, దారం....**ి**పద్య సూత్రంతో ఒక ఆకారాన్ని నిబంధించడం.
3. బంధం=సంకెల, గొలుసు కట్టు.
4. బంధం=నిర్మాణం....**ి**చిత్తరువుకు అనుగుణంగా పద్యాన్ని నిర్మాణం చేయడం.
5. బంధం=సంబంధం...**ి**చిత్తరువుకు పద్యానికి సంబంధం ఏర్పరచడం.
6. బంధం=కూర్పు, **ి**ఒకటిగా కూర్చుట. (ఉదా: అంజలి బంధం)చిత్రాన్ని-బంధాన్ని ఒకటిగా కూర్చడం.
7. బంధం=ఒద్దిక, ఐకమత్యం, ఆనురూప్యం...**ి**పద్దెం+చిత్తరువు ఒద్దికగా/ఐకమత్యంగా/ఆనురూప్యంగా ఉండడం. అక్షరాలు+ఆకారాలు ఐకమత్యంగా ఉండడం.
8. బంధం=సంయోగ విశేషం...**ి**రతి/కళా శాస్త్ర సంబంధంగ 84 బంధాలు చెప్పినారు. ఉదా: నాగపాశ బంధం. పాములవలె పెనవేసుకోవడ. వాటిలాగే ఒక ఆకారంతో ఒక పద్యం పెన వేసుకొని అద్భుతం.

రసాన్ని ఆవిష్కరించడం.

9. బంధం=చిత్రాలంకార విశేషం...కావ్య కన్యకు ఒక చిత్రమైన అలంకార విశేషం. చిత్తరువుతో కూడిన అలంకార విశేషం.

10. బంధం=దేహం...శరీరం(ఆత్మ) అనే ఆకారంలో ఆత్మను(అక్షరంపద్యం) నిలపడం.

పూర్వోక్త విషయాలన్నిటినీ పరిశీలిస్తే తెలిసిన సారాంశం----

పద్మం, ఖడ్గం మొదలైన ఆకారాల రేఖా చిత్రాలు నిర్మించి అందులో పద్యాల అక్షరాలను నియమంగా కూర్చడం బంధకవిత్వం/చిత్రబంధం. బొమ్మ పోకడను బట్టి అంటే బొమ్మయొక్క రేఖాచిత్రములోని కూడలి/సంగమ స్థానాలలో ఆవృత్తి అయ్యే అక్షరాలను (repeated letters) ఎంపిక చేసు కొని పద్య రచన సాగుతుంది. అలా రచించిన పద్యాలను 'బంధకవిత్వం' అంటారు. "బంధకవిత్వం" అనే పదబంధంలో 'కవిత్వం' శబ్దం గౌణం. ఇక్కడ కవిత్వం అంటే పద్యం అని భావించడం సబబు. కవి అంటే పద్యం చెప్పేవాడు అనే భావన ఉండేది. బంధంగా పద్యం ఉంటుంది కనుక దానిని బంధ కవిత్వం అన్నారు.

It is a Happy Marriage of a picture and poetry.

చిత్రానికీ పద్యానికీ ఉన్న ముడి బంధం. అది ఆనంద వివాహ బంధం.

ఈ *శతచిత్రమాలిక* ను రచించిన చి॥*మంత్రవాది వీరవెంకట సత్య నారాయణ* కు నా పరిపూర్ణ ఆశిషములు అంద జేయుచున్నాను.

బంధకవిత్వ పరిశోధకులు

-*వైద్యం వేంకటేశ్వరాచార్యులు*

డా. వేదుల(టి) సూర్యకాంతం,

ఎం.ఏ., పిహెచ్.డి.

విశ్రాంత ప్రధానాచార్యులు, ప్రభుత్వ
విద్యా సేవలు, 'సంగీత సేవా నిరత',

గుంటూరు

ది.05.02.2020

అభినందన చందనములు

కం. కవితలు చిత్రము లందున
ధవళపు కాంతుల సొగసులు దనరుచు నుండన్
రవణించిన విధము కనఁగ
కవిగా వాసిని గడింపఁ గాంక్షింతునయా!

కం. ప్రభలొల్కు చిత్రమాలిక
విభవము నొందును జగతిని వెలుగు లలరగన్
అభినందన చందనములు
శుభములు కల్గను సతతము శోభిలు మయ్యా!

- వేదుల(టి) సూర్యకాంతం

డా. ముప్పవరపు సింహాచల శాస్త్రి

వాచస్పతి, కేంద్ర నాటక సంగీత అకాడమీ
అవార్డు గ్రహీత, సువర్ణ గండపెండేర
సన్మానితులు, హరికథా శాఖాధిపతి,
ఎస్.వీ.సి.ఎమ్.డి., తిరుపతి
సెల్:986688968

ది.09.02.2021

అభినందనలు

కం. చిత్రము కవితల కూర్పు వి
చిత్రము బంధించు విధము చిత్రము లందున్
చిత్రము లన్నియు కనఁగ సు
చిత్రపు బంధములు తనరె చెన్నొందుచు నిటన్

కం. చక్కని కవితల నల్లుచు
చిక్కని తేనెల పలుకులు చిందింపంగన్
మక్కువ మీరఁగ చదివితి
నక్కజ మొందితి హృదయము నరుసముఁ దేలన్

- ముప్పవరపు సింహాచల శాస్త్రి

డా॥ మేడూరి సూర్యనారాయణ శర్మ
సంస్కృతోపన్యాసకులు, రచయిత,
వ్యాఖ్యాత, ఆకాశవాణి;
తి.తి.దే. ఉపన్యాసకులు,
హిందూ ధర్మ ప్రచార పరిషత్

ది.29-01-2021

అద్భుత ప్రక్రియ

పద్యములో నుండు అక్షరముల కూర్పుతో ఏర్పడిన పదముల నమరించు విధము అసాధారణ నిబంధనములతో, ఛందో నియమానుసారము వ్రాయు పద్యములను చిత్ర కవిత్వము/బంధ కవిత్వముగా పెద్దలు నిర్ణయించి యున్నారు. సంస్కృతమున చిత్రకవిత్వము తెలుగు కంటే ముందు కనబడు చున్నది. తరువాత అచ్చ తెలుగులోఆది కవి నన్నయ కాలమునకు కొలదిమునుపు వానిగా చెప్పబడుచున్న వేములవాడ భీమకవి వ్రాసినట్టు అనంతరము నన్నయ కాలానికి దాపువాడు నన్నెచోడుడు తన “కుమార సంభవమున” సర్వచిత్రములో శివుణ్ణి స్తుతించడం కనబడుతుంది. ఇలా అనేక మంది పూర్వ కవులు చిత్రబంధ కవిత్వము వ్రాసియున్నారు. కాలానుక్రమముగా ఛందోనిబద్ధత కొంతమంది ఆధునికులచే ప్రశ్నింప బడింది. అర్థము కాని ప్రక్రియగా నిందింప బడింది. వచన కవిత్వములో కూడా కొంతమంది కవులు చిత్ర కవిత్వమును వ్రాసియున్నారు. ప్రస్తుత కాలంలో ఛందోనిబద్ధతతో చాలామంది వయసుతో నిమిత్తము లేకుండా పద్య కావ్యములు, చిత్రబంధ కవిత్వము వ్రాయుట ఒక శుభ పరిణామము.

ఆ కోవకి చెందినవాడే నా మిత్రుడు కవి *“మంత్రవాది”.* మునుపు నాకు తెలిసి ఎనిమిది శతకములు వివిధ మకుటములతో వ్రాసియున్నాడు. ప్రస్తుతము ఈ *శతచిత్రమాలిక.* తాను రచించిన పద్యములనే కాక, *శ్రీ పోతానామాత్యులు* రచియించిన భాగవతము లోని కొన్ని పద్యములను చిత్రములందు బహు చక్కని రీతిలో కూర్చడం ముదావహము. అతని కలము నుండి మంచి కావ్యములు వెలువడాలని మనఃపూర్వకముగా కోరుకొనుచున్నాను. సకలదేవతానుగ్రహ ఫల సిద్ధిరస్తు!

-మేడూరి సూర్యనారాయణ శర్మ

డా. గంగవరపు బలరామకృష్ణ, ఎం.ఏ., పీహెచ్.డీ.
సంస్కృతోపన్యాసకః, స. కో-ఆర్డినేటర్,
సమర్పణ ప్రతిష్ఠానమ్, మంగళూరు;
స. కో-ఆర్డినేటర్ శ్రీ వేదవ్యాస సంశోధనా
కేంద్రం, శ్రీ సుబ్రహ్మణ్య మఠ,
కుక్కె సుబ్రహ్మణ్య, కర్ణాటక.
కరవాణి:9959085103

ది.31.01.2021

బహు సుందరమ్

పూర్వ అలంకారికులు తమ అలంకార గ్రంధములలో చిత్రబధములన ం గూర్చి వివరించారు. వారిలో ఆచార్య రుయ్యక, ఆచార్య విద్యానాథ, ఆచార్య జయ ందేవ మరియు ఆచార్య విశ్వనాథ మొదలైనవారు ప్రసిద్ధులు.

అగ్నిపురాణము నందు-

శ్లో॥ అనేకధా వృత్తవర్ణ విన్యాసైః శిల్ప కల్పనా।
తత్తత్ప్రసిద్ధ వస్తూనాం బంధ యిత్యభి ధీయతే॥

అనేక విధములైన వృత్తములలో(చిత్రములలో) అక్షరముల ఒక పర్యాయము మించి అనేక పర్యాయములు ఆవృత్తిగా వచ్చి, కవితా వస్తు ప్రాధాన్యత నను సరించి బంధింప బడతాయి. అలా మనసుకు ఆనందమును, ఆహ్లాదమును కలుగ చేస్తాయి.

మంత్రవాది వీరవెంకట సత్యనారాయణ కవి తన *శత చిత్రమాలిక* లో నియమనిబంధనల ననుసరించి చక్కని పద్యములను రచించి చిత్రములందు కూర్చడమే కాక మహాకవి *పోతనార్యుల* శ్రీమద్భాగవతమునుండి కొన్ని విశేష పద్యములను రేఖాచిత్రములలో బంధించి కృతార్థుడైనాడు. ఈ కవి మరిన్ని కావ్యములను రచించి ప్రసిద్ధి నొందవలెనని మనసా వచసా కోరుకొను చున్నాను.

-గంగవరపు బలరామకృష్ణ

నా మాట

కవి వరేణ్యులకు, సాహితీ వేత్తలకు, పండితోత్తములకు సవినమ్రపూర్వక వందన శతములు. గతంలో నేను వ్రాసిన శతకములను, పద్యకవితా సంపుటలను ఉభయభాషాకోవిదులు, సాహితీవేత్త, కావ్య, ప్రబంధకర్త, విశ్రాంతాంధ్రోపన్యాసకులు, గురుతుల్యులు బ్ర.శ్రీ. ***డా॥ రామడుగు వేంకటేశ్వర శర్మ*** గారు ప్రతి అంశమును లోతుగా పరిశీలించి పరిష్కరించి యున్నారు. వారికి నా వేవేల నమఃపూర్వక కృతజ్ఞతలను భక్తితో తెలుపు కొనుచున్నాను.

పూజ్య గురువులు, సాహితీబంధు బ్ర.శ్రీ. ***తోపెల్ల బాలసుబ్రహ్మణ్యశర్మ*** గారుపద్య విద్యను నేర్పి కవిగా గుర్తింపును ఇచ్చి, ఎంతో ప్రోత్సాహమును అంద జేయు చున్నారు. *"అనంతచ్ఛందము-శిక్షణ"* వాట్సాప్ సమూహమును స్థాపించి తద్వారా ఎంతో మందికి పద్యవిద్యను బోధించుచూ కవులుగా తీర్చి దిత్తున్నారు. అందున నేను నొకడిగా యుండుట నాకు గర్వ కారణము. వారికి భక్తితో వేవేల కృతజ్ఞతాభి వందనములు తెలుపుకొనుచున్నాను.

ప్రస్తుత ఈ *"శత చిత్రమాలిక"* చిత్రబంధ కవిత్వ రచన గురించి నేను ముఖ్యంగా *శ్రీ తోపెల్ల బాల సుబ్రహ్మణ్య శర్మ* గురువుగారికి, ప్రముఖ చిత్రబంధ కవిత్వ పరిశోధకులు శ్రీమాన్ *వైద్యం వేంకటేశ్వరాచార్యులు* వారికి నమఃపూర్వక కృతజ్ఞతలు తెలుపుకొనుచున్నాను. అదేవిధముగా డా॥ శ్రీమతి పావులూరి సుప్రభ గారు నిర్మించిన ఎన్నో బంధములను చూచి నేను ప్రేరణ పొంది రచించుట జరిగింది. ఈసందర్భమున వారికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియపరుచు కొనుచున్నాను.

ఇందు నేను వ్రాసిన పద్యములతో, తెలుగు సాహిత్య చరిత్రయందు ఎంతో ప్రాముఖ్యతను పొంది "న భూతో న భవిష్యతి" యను రీతిఁగ వెలు గొందిన....వెలుగొందుచున్న తెలుగు వారు పరమ పవిత్రముగా భావించే ఒక ప్రత్యేక కావ్యము, భక్తి తత్త్వమును చెవులకింపారఁ జేయఁగ ***శ్రీ బమ్మెర పోతనా మాత్యులు*** తెనుగించిన *శ్రీమద్భాగవతము* లోని కొన్ని పద్యములను కూడా నేనీ చిత్రములలో గూర్ప సాహసించితిని. ఆ మాహాత్ముని అమోఘ పద్య రచనకు కేవల మీ అల్పునిది చిత్రకల్పన మాత్రమే. ఈసందర్భముగా *శ్రీశ్రీశ్రీ బమ్మెర పోతనార్యులకు* సాష్టాంగ ప్రణామ శత సహస్రములను మనసా వచసా కర్మణా నేనర్పించు కొను చున్నాను.

అదే విధంగా దోషములు ద్రొల్లిన సందర్భంలో సవరణలను ప్రేమతో

సూచించిన సమూహములోని కవయిత్రి నేను 'అమ్మ'అని పిలిచే శ్రీమతి కన్నేపల్లి వరలక్ష్మి గార్కి ప్రణతులు.

బంగారు కుటుంబం లాంటి మా ***అనంతచ్ఛందము వాట్సాప్*** సమూహ సభ్యులందరికీ పేరు పేరునా నా నమఃపూర్వ కృతజ్ఞతలు తెలియ జేసుకొనుచున్నాను.

సహృదయులైన పండిత పాఠకులు దయతో నా ఈ ***"శత చిత్రమాలిక"***ను ఆదరించి మరింత ప్రోత్సాహమును అందించవలసినదిగా మనవి చేసుకొను చున్నాను ఎందరో మహానుభావులు! అందరికీ వేవేల వందన శతములు.

-రచయిత

శార్దూల పంచదళ పద్మ బంధము

రచన:పోతనార్య: పో.భా.ప్రా.పద్యం -మంత్రవాది



శా. శ్రీకైవల్య పదంబు జేరుటకునై చింతించెదన్ లోక ర
క్షైకారంభకు భక్తపాలన కళాసంరంభకున్ దానవో
ద్రేక స్తంభకుఁ గేళిలోల విలసదృగ్జాల సంభూతనా
నాకంజాత భవాండ కుంభకు మహానందాంగనా డింభకున్

బంధ కీలకం: భకు(న్) అనేది పద్మములోని వృత్తములో ఆవృత్తముగా వచ్చును. **పద్మము యొక్క తొడిమ నుంచి పఠింపవలెను.**

తేటగీతి షట్పద షడ్దళ బంధము

-మంత్రవాది



తేటగీతి షట్పద షట్దళ బంధము

తే.గీ. హరియె తెల్పఁగ జానకి యాస్వనితము
హరియు స్థంభించె నావార్త నంత వినఁగ
హరి! హరి! అనుచు కర్తవ్య మాచరింప
హరిని గూడి లంకాపురి కరిఁగి, ఖలుని
నజుఁడు హరివలె రావణున్ శిరము ద్రుంచి
హరి సదనమున కంపించె నవని మురియ

బంధ కీలకం: "హరి" అను పదము ఆరు దళములకు ఆవృత్తిగా వచ్చును. 'జానకీ ప్రియ వల్లభ రామచంద్ర' పద్యములోనిది కాదు.

కంద నామ బంధము

-మంత్రవాది



కంద నామ బంధము

కం. హరియే జగమంతయుఁ గన
హరియే సర్వము జగతికి నాదరు వతఁడే
హరియే జీవము జ్ఞానము
హరియే పరమాత్మ ప్రోచు హరిహరి యనగన్

బంధ కీలకం: 'హరియే' నాలుగు పర్యాయములు ఆవృత్తిగా వచ్చును. క్రింది నుండి ఎడమ. కుడి వైపులకు; లోపల ఎడమనుంచి కుడి వైపుకు, మరల మధ్య లో పైకి పఠింపవలెను.

కంద డోలా బంధము

-మంత్రవాది



కంద డోలా బంధము

కం. సిరి తిరుగిరిని సిరియు పతి
హరి తిరుగుచును నిలిచిరి; ధరారాధ్యా! యే
లి, రహినిడు మకరి హరి! కరి
సురా! చిరతము గన శూర! సురవర! రారా!

బంధ కీలకం: ఎడమ, కుడి స్థంభములు క్రింది నుండి పైకి పఠించి తదుపరి ఊయల తొట్టిలో అక్షరములు పఠించి పైకి వెళ్ళవలెను .

కంద ఘంటా బంధము

-మంత్రవాది



కంద ఘంటా బంధము

కం. రావేలా? వేడన్ వే
దావరణీయ నియమాయ! యజిత! శుభాంగా!
గావంగన్ రా! గావంగన్ శ్రీశా!
శ్రీవర! రహిని దయసేయ శీఘ్రము శ్రీలన్

బంధ కీలకం: పైనుంచి పఠించవలెను. వే-3; య-2; గా-2; ర-2; య-2; శ్రీ-2
పర్యాయములు ఆవృత్తిగా వచ్చును

కంద కౌస్తుభ వజ్ర బంధము

-మంత్రవాది



కంద కౌస్తుభ వజ్ర బంధము

కం. కరుణాత్మా! హరి! శౌరీ!

వరదా! భవ రోగ హారి! పావన కృష్ణా!

సురవంద్యా! సిరినాథా!

కరుణన్ జూపంగ రావె! కల్మష హరణా!

బంధ కీలకం: రి-3 పర్యాయములు ఆవృత్తిగా వచ్చును. సూచికల ఆధారంగా క్రింది నుంచి పఠింప వలెను.

తోదకవృత్త/మధురగతి రగడ ద్వాదశదళ పద్మ బంధము

-మంత్రవాది



తోదకవృత్తము/మధురగతి రగడ బంధము

శ్రీరమణా! కన శీఘ్రము రారా!
రా! రఘునందన! రాక్షస హారా!
మా రఘురామ! రమా హృది చోరా!
ధీర సమాకృత దేవర! రారా!
రా రవితేజమ! రాజిల రారా!
నీ రమతో గని నెమ్మిడ రారా!
వేరుఁగఁ జూడక వేగమె రారా!
రా ఋషివందిత! రాఘవ! రారా!
జీరఁగఁ జేయఁగఁ జింతల రా! రా
వా! రహిఁ గూర్పఁగ వారిశ! రారా!
ధారుణిఁ గాచఁగ దాశరథీ రా
రా! రణశూర! మురారి సుధీరా!

బంధ కీలకం: 12 దళములకూ వృత్తమునందు 'రా' ఆవృత్తిగా వచ్చును. దక్షిణము నుండి గడియార గమనము ననుసరించి పఠింపవలెను.

తేటగీతి డమరుక బంధము

-మంత్రవాది



తేటగీతి డమరుక బంధము

తే.గీ. శరణ మంటిని శితికంఠ! శరణు శూలి!
చరణముల వీడ కల్మష హరణ భక్త
వరద! కరకంఠ! తామసహర! సువీజ!
వరము నిడ నిన్ను పూజింతు నిరతము భవ!

బంధ కీలకం: శ-2; ని-2; ర-2; క-2; వీ-2 పర్యాయములు ఆవృత్తిగా వచ్చును.

కంద సింహాసన బంధము

-మంత్రవాది



కంద సింహాసన బంధము

కం. శ్రీదా! గురువర! సద్గురు
వేదాంత విభో! అభయద! వేడెద! స్వామీ!
నీ దయ నీ చిత్తము వర
దా! దయను గనుమ! హరా! సదా తిరమీయన్

బంధ కీలకం: పై నుంచి క్రిందికి పఠించవలెను. 'శ్రీగురుదత్త నుతి' వాక్య గర్భితము

కంద ఆందోళికా బంధము

-మంత్రవాది



కంద ఆందోళికా బంధము

కం. సారస మాతా దేవీ!

ధారా రసమతి గతినిడి తలఁగాచగదే!

సార రసాబ్జా! సార ర

సారమ వాణీ! అరయుఁగ ఛలమా! సరసా!

బంధ కీలకం: పల్లకి ఎడమ కొమ్ము నుండి పఠించి మరల అక్కడితో ముగింపవలెను

సారస....సరసా; పైన తి-2 పర్యాయములు ఆవృత్తిగా వచ్చును.

మాణవక వృత్త చంద్ర బంధము

-మంత్రవాది



మాణవకవృత్త చంద్ర బంధము

భారతి! నా భావములన్
భా రస మా భాసముగా
తీరుఁగ నా కావ్యములన్
జేరుమ! గాథల్ గనుమా!

బంధ కీలకం: భా-4 పర్యాయములు ఆవృత్తిగా వచ్చును. మధ్యనుంచి- పైకి, కుడివైపుకి, క్రిందికి, ఎడమ వైపుకి పఠించి తదుపరి వృత్తములోని అక్షరములను 'తీ' నుండి 'మా' వరకు పఠింపవలెను

కంద ముష్టి కఠారి బంధము

-మంత్రవాది



కంద ముష్టి కఠారి బంధము

కం. మ్రొక్కెద! సతతము శౌరీ!
మ్రొక్కెద! భక్తిఁగ యజింప ముదముఁగ శౌరీ!
మ్రొక్కెద! సిరిపతి శౌరీ!
మ్రొక్కెద! నినుఁ గని సిరులిడ మోహన శౌరీ!

బంధ కీలకం: 'మ్రొక్కెద' నాలుగు పర్యాయములు ఆవృత్తముగా వచ్చును.
మధ్య భాగము నుంచి ముందుకు పఠించవలెను.

ప్రమాణి వృత్త శివలింగ బంధము

-మంత్రవాది



ప్రమాణి వృత్త శివలింగ బంధము

పరేశ! సారసాబ్జ ధా

రి! రామలింగ! ఓ శివా!

వరాక నైతి నేను బ్రో

వ రావ! ఓ మహామహా!

బంధ కీలకం: పైనుంచి క్రిందికి పఠింపవలెను. 'పరమశివ కనుమ' వాక్య గర్భితము

ఉత్పలమాలా వృత్త చామర బంధము

-మంత్రవాది



ఉత్పలమాల చామర బంధము

ఉ. దండము విఘ్న నాథునకు, దండము వాణికి, చంద్రమౌళికిన్
దండము, బ్రహ్మదేవునకు దండము, శౌరికి దేవ దేవికిన్
దండము, నన్నపూర్ణకును దండము, ధాత్రికి నగ్నిచూలికిన్
దండము, కోటి వేల్పులకు దండడిఁ దెల్పెదఁ గోటి దండముల్

బంధ కీలకం: దండము(ల్)-8 పర్యాయములు ఆవృత్తిగా వచ్చును. చామరము యొక్క మొదలు భాగము నుంచి దండము(ల్) వరకు పఠించవలెను.

ఉత్పలమాలా వృత్త చామర బంధము

-మంత్రవాది

ఉత్పలమాల చామర బంధము

ఉ. దేవికి, చక్రపాణి సతి దేవికి, దివ్య సుగాత్రి యా మహా
దేవికి, దుఃఖ సంహరిణి దేవికి, సంపదలిచ్చి కాచు శ్రీ
దేవికి, భక్తితో భువిజ దేవికి యర్చనఁ జేయఁగా సదా
దేవికి సల్పెదన్ నుతులఁ దేవళమందున దేవ దేవికిన్

బంధ కీలకం: దేవికి(న్)-8 పర్యాయములు ఆవృత్తిగా వచ్చును. చామరము నందలి దేవికి(న్) నుంచి పఠించు చుండవలెను.

కంద ఛత్ర బంధము

-మంత్రవాది



కంద ఛత్ర బంధము

కం. శ్రీశ! శరణమో శ్యామల
కేశుడ! మాధవ! హరించు క్లేశము హరుడా!
లేశము విడకుండుమ! నను
శ్రీశ! శ్యామా! ముకుంద! శ్రీల నొసఁగుమా!

బంధ కీలకం: మూడు పాదముల వరకు పైనుంచి పఠించి, నాల్గవ పాదము ఛత్రము మధ్య భాగము లోని అక్షరములను క్రిందికి పఠింపవలెను. 'శ్రీశ! శ్యామా ముకుంద శ్రీలనొసగుమా!' వాక్య గర్భితము. 'శ్రీ' నుంచి 'మా' వరకు క్రిందికి పఠింప వలెను(గొడుగు కాడ)

తేటగీతి దర్పణ బంధము

-మంత్రవాది



తేటగీతి దర్పణ బంధము

తే.గీ. రిపుగణ భయాపహా! హరి! నీ కృపను గోర!
రమను మరియు నిను నుతింతు రమ్య వినుత!
తను కుతిల దమన! నరక తామస హర!
రమణు డమిత మోహ హర! అరయుమ శౌరి!

బంధ కీలకం: దర్పణమునకు ఈశాన్య భాగము నుండి పఠింపవలెను. రి-2; హ-2; ర-2; ను-2; త-2; న-2; ర-2; హ-2 పర్యాములు ఆవృత్తిగా వచ్చును.

తేటగీతి శ్రీచక్ర బంధము

-మంత్రవాది



తేటగీతి శ్రీచక్ర బంధము

తే.గీ. కనఁగ దీపించు శ్రీదేవి కామ్య మాత!

లయ మడంచును శ్రీమాత రమ్య! వేగ

సిరుల నిచ్చుచు శ్రీలక్ష్మి చేరి ప్రోచు

కమల వాసిని తల్లిగఁ గాచు నింక

బంధ కీలకం: శ్రీ-3 పర్యాయములు ఆవృత్తిగా వచ్చును. పైన దళము నుంచి పఠింపవలెను. చివరి పాదము దళములలో 'కమలవాసిని తల్లిగ గాచునింక' వాక్య గర్భితము.

చంపకమాలా వృత్త నాగ బంధము

-మంత్రవాది



చంపకమాల నాగ బంధము

చం. శరణు హరీశ! శౌరి! ధర! సార శుభప్రద! దేహ పాప సం
హర! నయగార కారణ! సురాసుర వర్ణ్య! శరీరతా భయా
హర! అహమాపహార! మహదాహ మహత్తర శ్రీహరీ! వరా!
సిరి వరమే! దయారస! శశీశగ! పద్మ పరాయణా హరీ!

శశీశ=చంద్రునికి ప్రభువు(శివుఁడు)

గ=జయముఁ గూర్చు వాఁడు

బంధ కీలకం: దీనికే శేషబంధమని పేరు కలదు. సర్పము శిరస్సు నుంచి పఠింపవలెను. 24 అక్షరములు ఆవృత్తిగా వచ్చును.(84-24=60)

చంపకమాలా వృత్త నాగ బంధము

-మంత్రవాది



చంపకమాల నాగ బంధము

చం. జనగణముల్ సదా నతులొసంగుచుఁ జేయఁగఁ బూజఁ గొంటివే!
అనయము నీదు గానమున నర్షము నొంది దినమ్ము వేడుచున్
ఘనమగు నీదు ధ్యానమును క్రౌంచనిషూదన! సల్పుచుండగన్
వినయము విద్య జ్ఞానముల వేడ్క నిడంగను రావ షణ్ముఖా!

బంధ కీలకం: *శిరస్సు నుండి పఠింపవలెను. 'న' నాల్గు పర్యాయములు ఆవృత్తముగా వచ్చును. నాగము యొక్క లోపలి భాగము నుంచి వెలుపలి వైపునకు కుడి నుండి ఎడమవైపునకు పఠించి, తోకతో ముగించ వలెను.*

కంద సప్తశీర్ష నాగ బంధము

-మంత్రవాది



కంద సప్తశీర్ష నాగ బంధము

కం. హరి! రఘుపతి! వరద! నగధ
ర! రమణుడ! వరము లిడనఁగ రఘుకుల తిలకా!
విరిఁ నుతిలిడ సతము సరఁగు
న రహిని సరసఁ బిలిచితిని నరపతి ప్రణుతా!

బంధ కీలకం: శిరస్సునుండి పఠింపవలెను. ర-7; ము-2; న-2; తి-2; స-2; లి-2 పర్యాయములు ఆవృత్తిగా వచ్చును.

నారాయణ వృత్త సుదర్శన చక్ర బంధము

-మంత్రవాది



నారాయణ వృత్త సుదర్శన చక్ర బంధము

లక్షణము: ర-త-హ(గ,ల); సప్రాస

శ్రీధరా! రా! రావ! శ్రీశ!

శ్రీధరా! నీ రాక శ్రీయె

శ్రీధవా! శ్రీవాస శ్రీకి

శ్రీదయా మాయావి శ్రీద!

బంధ కీలకం: ఒకటవ పాదములోని 3,5 (రా), రెండులో3,5 (రా), మూడులో 3,5(వా), నాలుగులో 3,5(యా) లు ఆవృత్తాక్షరములు. కేంద్రములోని 'శ్రీ' 8 పర్యాయములు వినియోగింప బడినది.

రుగ్మవతీ వృత్త శంఖ బంధము

-మంత్రవాది



రుగ్మవతీ వృత్త శంఖ బంధము

లక్షణము: భ-మ-గ; సప్రాస; యతి-6

మారుతి దేవా! మాన్యవరా! మా
మార హరా! భీమా! హరి నామా!
మారఘు భక్తా! మా శభనామా!
మా రహి నీవే మా ఘన నామా

బంధ కీలకం: కేద్రంలోని 'మా' అక్షరము 4 పర్యాయములు ఆవృత్తముగా వచ్చును.

మేదురదన్త/కిరీటివృత్త/హరిగతి రగడ

అష్టశిశు నాగ బంధము   -మంత్రవాది



మేదుర దన్త/కిరీటి వృత్త/హరిగతి రగడ అష్ట శిశు నాగ బంధము

సల్పరే! ధ్యానము నిత్యము శంకర శంకర టంచును భక్తిగ సల్పరే!

సల్పరే! గానపు సేవలు చక్కఁగ చక్కఁగ సామిని హృత్తును నిల్పరే!

నిల్పరే! దృష్టిని గొప్పఁగ నిక్కము నిక్కము నిత్యము భక్తిని తెల్పరే!

తెల్పరే! సన్నుతి నెల్లరు తీరుఁగ తీరుఁగ షోడశ పూజలు సల్పరే!

బంధ కీలకం: శంకర, చక్కగ, నిక్కము, తీరుగ చిత్రంలో ఒక పర్యాయము మాత్రమే కనబడతాయి. కానీ, రెండవ పర్యాయము పఠింపవలెను.

ఉత్పలమాలా వృత్త సూర్య రథ బంధము

-మంత్రవాది



ఉత్పలమాల సూర్య రథ బంధము - 'శ్రీరామ వినంగ మా దొర కనుమ'

ఉ. శ్రీవర! రాఘవా! అమర సేవిత! కుంభిని నంద కారకా!
మా విగతుల్ గనంగఁ జనుమా! సతమున్ రహి నీయగన్ దొరా!
పావని నాథ! భూరివర! భారముఁ దీర్పుమ! శీఘ్రమో కలీ
శా! వరరామ! నీకు నుతి సల్పెద! తాప మడంచవే హరీ!

బంధ కీలకం: 'శ్రీరామ వినంగ మా దొర కనుమ' వాక్య గర్భితము. పైనుంచి క్రిందికి, ఎడమ నుండి కుడి వైపుకి పఠింపవలెను.

కంద పరశు బంధము

-మంత్రవాది



కంద పరశు బంధము

కం. హరహర! పురహర! రయమున

నరుఁగిడి కావంగ రావ! అంబరకేశా!

వరదా! సన్నుతి సల్పఁగ

వరమిడు కైలాసవాస! పన్నగధారీ!

బంధ కీలకం: కేంద్రములోని 'ర' అక్షరము 7 పర్యాయములు ఆవృత్తము.

విశ్వదేవీ వృత్త సుదర్శన చక్ర బంధము

-మంత్రవాది



విశ్వదేవీ వృత్త సుదర్శన చక్ర బంధము

రామా! సీతానాథా! వరా! రాఘవా! శ్రీ
రామా! రా! రారా! శ్రీకరా! రాజధీరా!
రామా! ప్రోవంగన్ వేగ రారా! భరింపన్
రామా! శూరా! రావేలరా? రా! హరీ! రా!

బంధ కీలకం: కేంద్రములోని 'రా' అక్షరము 402 పర్యాయములు ఆవృత్తిగా వచ్చును.

కేంద్రము లోని 'రా' నుండి పైకి తదుపరి గిడియారపు గమనము వలె పఠింప వలెను.

ఇంద్రవజ్ర వృత్త కౌస్తుభ బంధము

-మంత్రవాది



ఇంద్రవజ్ర వృత్త కౌస్తుభ బంధము

శ్రీశా! మురారీ! సురసేవితా! రం

గా! శేషశాయీ! సుభగా హరీ! రా!

ఈశా! మదం బీసుల నీడ్చుమయ్యా!

నాశంబు జేయన్ వ్రజనాథ! కృష్ణా!

బంధ కీలకం: కేంద్రములోని 'సు' 3 పర్యాయములు ఆవృత్తాక్షరముగా వచ్చును.

సూచికల ఆధారంగా పఠింపవలెను

కంద నామ బంధము

-మంత్రవాది



కంద నామ బంధము

కం. మ్రొక్కెద శ్రీశా! రమణా!

మ్రొక్కెద నిరతమ్ము నిన్ను మ్రొక్కెద శుభదా!

మ్రొక్కెద శరణం బనుచున్

మ్రొక్కెద దీవించు స్వామి! మ్రొక్కెదఁ గనుమా!

బంధ కీలకం: మ్రొక్కెద యను పదములోని 'మ్రొక్కె' 4 పర్యాయములు ఆవృత్తిగా ఉపయోగించును. క్రిందినుండి మధ్యనామములోని అక్షరములను పఠించి ఎడమ కుడి నామాక్షరములను వరుసగా పఠింపవలెను.

శార్దూల వృత్త నమస్కార బంధము

-మంత్రవాది



శార్దూల నమస్కార బంధము- 'శ్రీరామా రారా!'

శా. శ్రీరామా! దశకంట హార రమణా! శ్రీశా! సురాధీశ్వరా!

రారా! జానకి వల్లభా! రఘువరా! రారా! హరా! మా దొరా!

రారా! శ్రీవరదా! హరీశ! ఝుష హారా! భుజ ప్రాణేశ్వరా!

మా రామా! గొనుమా! నుతింతు నతులన్ మాంపాహి లోకేశ్వరా!

బంధ కీలకం: చిటికెన వ్రేలు నఖమునుండి పఠింపవలెను. 'శ్రీరామా రారా' వాక్య గర్భితము.

కవికంఠభూషణ వృత్త గోపుర బంధము

-మంత్రవాది



కవికంఠ భూషణ రథ బంధము

ఘన పల్లవంబులను గర్జన తోడను భీకరంబుగా
వనమందు వాయుసుతు భంజన చేయుచు నుండ నాతనిన్
వనరక్షకుల్ గనిరి బల్లిదుడై యట సంచరించు నా
హనుమంతు నాగ్రహము నత్తరి కంపితులై భయంబుతో

బంధ కీలకం: పైనుంచి క్రిందికి(ఎడమ నుండి కుడికి...కుడినుండి ఎడమకు...ఎడమనుండి కుడికి...) చివరి వరకూ పఠింపవలెను.

శార్దూల వృత్త గోపుర బంధము

-మంత్రవాది



శార్దూల గోపుర బంధము- 'దేవీ శారద! సదా బ్రోవుమా!'

శా. దేవీ! శారద! నీ పదంబులను నేతీరుంగఁ బూజింతునో?
ఓ వాగీశ్వరి! తెల్పుమా! వ్యధల నే నోర్వంగ లేనైతి నీ
సేవారక్తుడనై నుతింతు; పదముల్ జేకూర్చ ఖిన్నుండనే!
నే వేడంగ దయామయీ! అరుఁగిడన్ నీవే సదా బ్రోవుమా!

బంధ కీలకం: పైనుంచి క్రిందికి(ఎడమ నుండి కుడికి...కుడినుండి ఎడమకు...ఎడమనుండి కుడికి...) చివరి వరకూ పఠింపవలెను. 'దేవీ శారద! సదా బ్రోవుమా!' వాక్య గర్భితము.

కంద గవాక్ష బంధము

-మంత్రవాది



కంద గవాక్ష బంధము- 'శ్రీశ పదమున్ నే విడువన్'

కం. శ్రీకేశవ! లక్ష్మీపతి

మా కష్టమ్ముల్ దహింప మాన్య! నిరతమున్

నీకై సన్నుతి సల్పన్

నే కోరంగా నుతివిను నేనిఁడు ద్రోవన్

బంధ కీలకం: 'శ్రీశ పదమున్ నే విడువన్' వాక్య గర్భితము. పైనుండి క్రిందికి పఠింప వలెను.

చంద్రరేఖా వృత్త పద్మ బంధము

-మంత్రవాది



చంద్రరేఖా వృత్త పద్మ బంధము- 'హరీ నుతింతునో విభో'

వాసుదేవ! నతి శ్రీహరీ! భజింతు విష్ణుదేవా!
వాసవా! సిరిపతీ! నుతింపఁ జేకొనంగ రావా!
వాసుకమ్ముఁన నెజింతునో పరాత్పరా! సభావా!
వాసిగన్ సిరినిడన్ విభో! వరాంగ! బ్రోవరావా!

బంధ కీలకం: కేంద్రములోని 'వా' 8 పర్యాయములు ఆవృత్తాక్షరముగా వచ్చును. పద్మ రేఖలకు ఆనియున్న వృత్తములలో 'హరి నుతింతునో విభో' వాక్య గర్భితము.

విద్యున్మాలా వృత్త ద్వార బంధము

-మంత్రవాది



విద్యున్మాలావృత్త ముఖద్వార బంధము

శ్రీవత్సా! నేత్రీశా! శ్రీ! రా!

శ్రీవంద్యా! శౌరీ! రా రావే!

రా! వేగంగా రక్షింపన్ రా!

రావే! నీవే రక్షా! జోతల్

బంధ కీలకం: శ్రీ-2; రా-2; వే-2 పర్యాయములు ఆవృత్తముగా వచ్చును. ఎడమ స్థంభము క్రింది నుండి పైకి పఠించుచు కుడి స్థంభముతో ముగింప వలెను.

మృత్యుంజయ వృత్త శ్రీ బంధము

-మంత్రవాది



మృత్యుంజయ వృత్త "శ్రీ" బంధము

శ్రీరాఘవా! మద్బాంధవా!
కారుణ్య వాసీ! కావవా!
ఓ రామచంద్రా వేడగన్
మారాజువై నీ వేలగన్

బంధ కీలకం: వా-2; వా-2 పర్యాయములు ఆవృత్తిగా వచ్చును, 'శ్రీ'ఏ విధముగా వ్రాస్తామో ఆవిధముగానే పఠింపవలెను.

కంద గోపుర బంధము

-మంత్రవాది



కంద గోపుర బంధము- "శ్రీకరుడు హరియే"

కం. శ్రీశంకరుడే హరుడట
నీశుం గడు భక్తిఁ గొలువ నిల హరుఁ గనుచున్
క్లేశములను రిపుహరి గొను
నా శివుడే ప్రోచి యేలు నాదానవులన్

బంధ కీలకం: పైనుండి క్రిందికి (ఎడమ నుండి కుడివైపుకి) పఠింప వలెను.

'శ్రీకరుడు హరియే' వాక్య గర్భితము.

తేటగీతి రథ బంధము

-మంత్రవాది



తేటగీతి రథ బంధము - 'శ్రీహరీ వేవేలు నతులు దేవ'

తే.గీ. శ్రీశ! హరి! శ్రీకరీశ! సిరినిడ వేడు
చుంటి నరుదెంచ వేమయ్యా? శుభము లీయ
పిలువ నా వినతులు వినవేల? చలమ?
తుటుపు బేలులన్ గడఁదేర్చు దొడ్డవయ్యా!

బంధ కీలకం: పైనుండి క్రిందికి (ఎడమ నుండి కుడివైపునకు) పఠింపవలెను.

'శ్రీహరీ వేవేల నతులు దేవ' వాక్య గర్భితము.

విద్యున్మాలా వృత్త ధర్మచక్ర బంధము

-మంత్రవాది



విద్యున్మాలావృత్త ధర్మచక్ర బంధము

రావా! రామా రా! వేల్పై రా!

రావేలా? మారామేలా? రా

రా! వేదాంగా! రా స్వామీ! రా!

రావా? బ్రోవన్ రామా రారా!

బంధ కీలకం: కేంద్రములోని 'రా' 8 పర్యాయములు ఆవృత్తిగా వచ్చును. కేంద్రము లోని 'రా' నుంచి పైకి గడియార సంచారము వలె పఠింపవలెను.

ఉత్పలమాలా వృత్త పంచపాద గోపుర బంధము

-మంత్రవాది



ఉత్పలమాల పంచపాది గోపుర బంధము- "రామ! నానాధా! నరేశ!"

ఉ. ధీరుడు రామచంద్రుఁగని ధీమతితో కొలువంగ నాతఁడే
    భారము నార్చు నాపదలఁ బాపును గల్గును ధాత్రిలో స్థితుల్
    వారిజ నేత్రియున్ గనఁగ భాగ్యము సంపద లొప్పు దానవా
    రే రహితోడఁ గావఁగను శ్రీశునిగా నరుదెంచె నేలఁగన్
    దీరుఁగ స్వామిఁ జూడ వెతఁ దీర్చును నీశ మురారి సర్వమై

బంధ కీలకం: పైనుంచి క్రిందికి (ఎడమ నుంచి కుడివైపుకి పఠింపవలెను. 'రామ నానాధా నరేశ' వాక్య గర్భితము.

కంద పుష్ప బంధము

-మంత్రవాది



కంద పుష్ప బంధము

కం. మ్రొక్కెద గణపతి దేవుని
మ్రొక్కెద వాక్పతిని నేను మోదము తోడన్
మ్రొక్కెద చదువుల తల్లిని
మ్రొక్కెద మెచ్చఁగ కరుణను ముక్కోటి సురల్

బంధ కీలకం: 'మ్రొక్కెద' 4 పర్యాయములు ఆవృత్తిగా వచ్చును. క్రింది నుంచి పైకి ఎడమ రెక్క, 2వ, 3వ, 4వ రెక్కలలోనివి వరుసగా పఠింపవలెను.

కంద కల్పవృక్ష బంధము

-మంత్రవాది



కంద కల్పవృక్ష బంధము

కం. పావనములు హరిపదముల
సేవనములు జనులకు వర జీవనములు నా
శ్రీవనములు పుణ్య గిరులు
పూవనములు హరికి నెలమిఁ బూన్పు భువనముల్

బంధ కీలకం: వృత్తములలోని పా, సే, జీ, పూ, భు అను అక్షరముల అనుసంధానముతో 'వనములు/ల్' 6 పర్యాయములు ఆవృత్తిగా ఉపయోగింప బడినవి.

ఉత్పలమాలా వృత్త స్వస్తిక బంధము

-మంత్రవాది



ఉత్పలమాల స్వస్తిక బంధము

ఉ. దేవికి, చక్రపాణి సతి దేవికి, దివ్య సుగాత్రి యా మహా
దేవికి, దుఃఖ సంహరిణి దేవికి, సంపదలిచ్చి గాచు శ్రీ
దేవికి, భక్తితో భువిజ దేవికి యర్చనఁ జేయఁగా సదా
దేవికి సల్పెదన్ నుతులఁ దేవళమందున దేవ దేవికిన్

బంధ కీలకం: 1, 2, 3, 4 ప్రకారము దే'వికి' అనుసంధనమై నడకలో ఉపయోగ పడుతుంది. కుడి, ఎడమ, పైకి, క్రిందికి పఠింపవలెను.

తేటగీతి రథ బంధము

-మంత్రవాది



తేటగీతి రథబంధము- 'శ్రీని ధరించిన తిరుమలేశ'

తే.గీ. శ్రీలనిడుమ! శ్రీధర! హరి! శ్రీవిరించి

కరుణఁ జూపుమ! చిన్మయ! కమలనయన!

నగవు లొలికించు సతిఁ గూడినావు కరుణ

నేలుమ! మురారి! లేచిరావే! శశిముఖి!

బంధ కీలకం: పై నుండి క్రిందికి (ఎడమ నుండి కుడివైపునకు) పఠింపవలెను. 'శ్రీని ధరించిన తిరుమలేశ' వాక్య గర్భితము.

అచలవృత్త కైవల్య స్థాన మండల బంధము

-మంత్రవాది



అచలవృత్త కైవల్యస్థాన మండల బంధము

గగన గ సరిగమ

రిగలను గగముగ

ను గగనపు గతిని

సుగముగ సలిపెను

గగన=స్వర్గలోకపు; గ=గంధర్వుండు; సరిగమ రిగ=స్వరములను; గగము=ఘనము; గగనపు=ఆకాశములో; సుగముగ=ఇంపుగ.

బంధ కీలకం: కేంద్రములోని 'గ' 8 పర్యాయములు ఆవృత్తిగ వచ్చును. సూచించిన సంఖ్యల ననుసరించి పఠింపవలెను.

మేదురదన్త/కిరీటి వృత్త కామధేను

బంధము -మంత్రవాది



మేదుర దన్త/కిరీట వృత్త కామధేను బంధము

శ్రీహరి నామము నిత్యము గానముఁ జేయఁగఁ గల్గును సంపద విద్యలు
దేహము నందున బాధలు తగ్గను; తీరుఁగ స్వామిని కాంచిన చాలును
నీహముఁ దీరునుశీఘ్రము; సత్యము నెంచఁగ భారము నోసరిలంగను
హాహలమే హరి! యంచు నశించును నశ్వరువేల? నుతింపరె! శౌరిని

బంధ కీలకం: తోక నుంచి 'శ్రీహరి...పఠించుచు, తదుపరి వెనుక కాలు...తరువాత కాలు.... దాని ముందు కాలు... ఉదరము... తరువాత కాలు...దాని ముందు కాలు... దౌడ.....మోర....మోపురము....వీపు....ఇలా పఠింపవలెను.

తేటగీతి గజ బంధము

-మంత్రవాది



తేటగీతి గజ బంధము

తే.గీ. హరిహరియని కరి పిలువ నరయ శౌరి
రిపుహరుం డరిగి వడిఁ గరి యిడుమఁ గని
రమణు మకరి యను రిపు నడంచె దునిమి
హరివర రిపుహరుడు శార్ఙ్గియమర పూజ్య!

***బంధ కీలకం:** తొండము, తల, వీపు వరకు; తదుపరి తలపై ఉన్న 'కరి'లో 'రి'తో ముందు కాలు; 'పిలువ'లో 'వ'తో రెండవ కాలు; 'నరయ'లో 'ర'తో ఉదరము, మూడవ కాలు; 'శౌరి'లో 'రి'తో చట్ట భాగము, నాల్గవ కాలు వరకు పఠింపవలెను. మరల తొండములో వృత్తములలో అమర్చిన హ,రి,వ, ర,రి అను అక్షరములు నాల్గవ పాదములో వరుసగా వచ్చి తోకతో పూర్తి యగును.*

ఆలోల వృత్త కోణార్క రథ చక్ర బంధము

-మంత్రవాది



ఆలోల కోణార్క రథ చక్ర బంధము

శ్రీరామా! రఘురామా! మా సీతాపతి రారా!
మారామా! ఘనభీమా! మా రాజా! రఘునాథా!
వీరా! మా గూణధామా! మారామేలర? తండ్రీ!
రారా! శ్రీకర రామా! మా పాపాల హరింపన్

బంధ కీలకం కేంద్రములోని 'మా' 8 పర్యాయములు ఆవృత్తి. చక్రము పైనుంచి గడియారపు గమనమువలె 1-5(తూ-ప) మొదటి పాదము; 6-2(వా-ఆ) రెండవ పాదము; 3-7(ద-ఉ) మూడవ పాదము; 4-8(నై-ఈ) నాల్గవ పాదము వరుసగా వచ్చును.

కంద త్రిశూల బంధము

-మంత్రవాది



కంద త్రిశూల బంధము

కం. హరహరహర యనగను హరి
హరిహరిహరి యన హరుఁడును నరయును జగతిన్
హరిహరు లిరువురి నడుమను
హరిహర యను చిరమరఁ గన నఘములు కలుగున్

బంధ కీలకం: ర-3; రి-5 పర్యాయములు ఆవృత్తిగా వచ్చును. క్రింది నుండి పైకి శూలము ఎడమ, మధ్య, కుడి భాగములు వరుసగా పఠింపవలెను.

ప్రమాణి వృత్త మయూర బంధము

-మంత్రవాది



ప్రమాణి వృత్త మయూర బంధము

హరా! హరా! హలాహలా
ధరా! ధరాధవా! ధరా
ధరా! ధమా! ధణాధణా
కరా! కకా కళాకరా!

ధరాధవా=భూమిని భయపెట్టు వాఁడు; ధరాధవ=భూతల నాథుఁడు; ధరాధరా=భుమిని కంపింప చేయువాఁడు; ధమః=శబ్దము; ధణాధణా=ధణధణ(శివతాండవము); కకా=శరీరమును కదిలించు; కళాకర=కళను చేయువాఁడు

బంధ కీలకం: కంఠం-హ-4; పింఛం-ధ-4; కుడి రెక్క-ధ-4; ఎడమ రెక్క-క-4 పర్యాయములు ఆవృత్తిగా వచ్చును. "హ" నుంచి పింఛములలోని అక్షరములను వరసగా గడియార గమనమువలె పఠింపవలెను.

కంద ఘంటా బంధము

-మంత్రవాది



కంద ఘంటా బంధము

కం. నమ్మితి నగధర! శ్రీశా!

నమ్మితి ఖేదము హరించు నందజ శ్రీశా!

నమ్మితి శుభదా శ్రీశా!

నమ్మితి ననుఁ గనఁగ రావ! నతిఁగొని శ్రీశా!

బంధ కీలకం: నమ్మితి-4; శ్రీశా-4 పర్యాయములు ఆవృత్తిగా వచ్చును. పైనుంచి క్రిందికి పఠింపవలెను.

సుమంగళి వృత్త అభయహస్త బంధము

-మంత్రవాది



కలహంస వృత్త అభయహస్త బంధము

శుభదా! దయాకర! శుభంకర శర్వా!

నభవా! సదాశివ! నటాభ! భవా! రా!

అభయమ్ము నీయవె! హరా! శశిధారీ!

అభయా! సురాభ! భయహారి! భరింపన్

బంధ కీలకం: కేంద్రములోని భ-5 పర్యాయములు ఆవృత్తిగా వచ్చును.

సూచిక ఆధారముగా పఠింపవలెను.

ఆటవెలది శంఖ బంధము

-మంత్రవాది



ఆటవెలది శంఖ బంధము

ఆ.వె. శ్రీకరా! మురారి! శ్రీధవ! మా ధవ!
భక్త బంధు వరద! భరణి వినుత!
కరిని దరిని జేర్చి కరుణించి నావట!
కమలనాభ! దేవ! కనఁగ రావ!

బంధ కీలకం: శ్రీ-2; వ-2; ర-2; ర-2; వ-2 పర్యాయములు ఆవృత్తిగా వచ్చును. మధ్య 'శ్రీ' నుంచి ఎడమ వైపుకి, పైకి, కుడివైపుకి, క్రిందికి, కుడి పార్శ్వము, తదుపరి ఎడమ పార్శ్వము పై నుంచి క్రిందికి పఠింపవలెను.

కందాంబుజ బంధము

-మంత్రవాది



కందాంబుజ బంధము

కం. శ్రీహరి నామముఁ జెప్పరె!

శ్రీహరి కాచును నిరతము శ్రీహరి యనఁగన్

శ్రీహరి చరించు సర్వము

శ్రీహరి నాథుఁడు జగతికి శ్రీహరి యనరే!

బంధ కీలకం: శ్రీహరి-6 పర్యాయములు ఆవృత్తిగా వచ్చును. 6 రెక్కలలోని పదములను ఎడమనుండి కుడివైపునకు 'శ్రీహరి' తో పఠింపవలెను.

కంద శుక బంధము

-మంత్రవాది



కంద శుక బంధము

కం. నీవే సర్వము రామా!
నీవే మనమున వసించు నిత్యము రామా!
నీవే ధైర్యము రామా!
నీవే తోడని నుతింతు నిను శ్రీరామా!

బంధ కీలకం: తోక-నీవే-4; కంఠం-రామా-4 పర్యాయములు ఆవృత్తిగా వచ్చును.

క్రింది నుండి పైకి పఠింపవలెను.

కంద నాసికాభరణ బంధము

-మంత్రవాది



కంద నాసికాభరణ బంధము

కం. అమ్మవు జగతికి గౌరీ!
అమ్మవు ముజ్జగము లేలు యద్రిజ గౌరీ!
అమ్మవు సురలకు గౌరీ!
అమ్మవు శోకము హరింపు మవనిని గౌరీ!

బంధ కీలకం: అమ్మవు-4; గౌరీ-4 పర్యాయములు ఆవృత్తిగా వచ్చును. మధ్య పదములు 4 భాగములందు(ఎడమ నుండి కుడికి) పఠింపవలెను.

సింహరేఖావృత్త సుదర్శన బంధము

-మంత్రవాది



సింహరేఖా వృత్త సుదర్శన బంధము

శ్రీశ! శౌరి! శౌరి శ్రీకిన్

శ్రీశ! నాఘు నాఘు శ్రీకిన్

శ్రీశ! వేల్పు వేల్పు శ్రీకిన్

శ్రీశ! ఔేడు ఔేడు శ్రీకిన్

బంధ కీలకం: కేంద్రములోని శ్రీ-8; శౌ-2; నా-2; వే-2; ఔ-2 పర్యాయములు ఆవృత్తిగా వచ్చును. శ్రీ నుండి పైకి పఠింపవలెను

తేటగీతి 'కచ్ఛపి' వీణా బంధము

-మంత్రవాది



సర్వలఘు తేటగీతి 'కచ్ఛపి' వీణా బంధము

తే.గీ. స్వరములను పరిపరి సరి పద పస రస
పలు పలుకుల సడుల నిడి పలుకుఁజెలి క
రమున నమరిన సువహావు రహిని యొసఁగు
సరస గుస ఝురుల జనని స్తవము గొనుమ!

సువహ=వీణియ; సరి=సరియైన; పద=శబ్ద; పస=సారుస్య; రస=రసముతో; పలు పలుకుల= వివిధ మాటల; సడులనిడి= ధ్వనుల నిడి; గుస=దీర్ఘముగా అల్లబడిన; స్తవము=స్తోత్రము.

బంధ కీలకం: ప-2; రి-2; ప-2; స-2; ప-2; లు-2; స-2; స-2 పర్యాయములు ఆవృత్తిగా వచ్చును. ఎడమ నుండి కుడివైపునకు పఠింపవలెను,

చిత్రపద వృత్త సుదర్శన చక్ర బంధము

-మంత్రవాది



చిత్రపద వృత్త సుదర్శన చక్ర బంధము

శ్రీకర! మీరలు శ్రీయున్

శ్రీకర! కోరఁగ శ్రీలన్

శ్రీకర ధారల శ్రీతో

శ్రీకర సారస శ్రీశా!

బంధ కీలకం: కేంద్రములోని శ్రీ-8; 1పా.లో ర-2; 2పా.లో ర-2; 3పా.లో ర-2; 4పా.లో ర-2 పర్యాయములు ఆవృత్తిగా వచ్చును.

కంద చతుర్మార్గ తటాక బంధము

(నా కృష్ణా శతకమునుండి) -మంత్రవాది



కంద చతుర్మార్గ తటాక బంధము-నా కృష్ణా శతకము నుండి

కం. **శ్రీ**కర! శుభకర! శార్ఙ్ణి! వి-వేకము విజ్ఞతల నిడుమ! వేడు కొనంగన్
లోకపు పోకడ తెలియదు-నీకడ శరణమును గోరి నిలిచితి కృష్ణా!

కం. **దే**వుఁడు లేడను వారల-నేవిధిఁ జూచెదవు దేవ! ఇలలో రమణా!
లేవని వాదించు జనుల-కీవే దిక్కని తెలుపుచు నేలుమ! కృష్ణా!

కం. **వీ**ఁడితి నహమును మోహము-వీఁడితి సర్వము నినుఁగని వేగిర పడుచున్
వేఁడుక మీరఁగ పదముల-వేఁడెద నిను వేఁగ రావ! వేంకట కృష్ణా!

కం. **శ**కటాసురుని వధింపఁగ-నకటా! నీదు మృదువైన యంఘ్రి తలముతో
నొకటే యడుపును దాఁపఁగ-శకలములై మరణ మొందె సన్నుతి **కృష్ణా!**

బంధ కీలకం: కేంద్రములోని కృష్ణా-4 పర్యాములు ఆవృత్తిగా వచ్చును. తూర్పు-శ్రీ; ఉత్తరము-దే; పశ్చిమము-వీ; దక్షిణము-శ తో పఠింప వలెను. "శ్రీదేవీశ! కృష్ణా!" వాక్య గర్భితము.

కంద కురంగ హస్తముద్ర బంధము

-మంత్రవాది



కంద కురంగ హస్తముద్ర బంధము

కం. హరిహరి యని పిలిచిన సరి
వరముల నిడుచు ననయమును భరణము నొసఁగన్
గిరిధర యనఁగ నరుఁగిడుచు
కరివరద! సరగున మనలఁ గరుణను నరయున్

బంధ కీలకం: తర్జని తో ప్రారంభించి అరచేయి క్రింది భాగముతో ఆపవలెను.
బాణపు గుర్తుల ననుసరించి పఠింపవలెను.

తేటగీతి చక్ర బంధము

-మంత్రవాది



తేటగీతి చక్ర బంధము-"రామరాజా! నతులివె!"

తే.గీ. రాఘవా! నిను వేడంగ రా! రయమున
మర్మ మేటికి? వేదాంగ! మదిఁ దలంతు
రామ! రక్షించు వేగంగ రహిని నేలి
జాగు వీడుమ! వేవేల సన్నుతులివె!

బంధ కీలకం: కేంద్రములోని వే-4 పర్యాయములు ఆవృత్తిగా వచ్చును. గడియార గమనమునకు వ్యతిరేకముగా ఉత్తరమునుండి పఠింపవలెను. 'రామరాజా నతులివె' వాక్య గర్భితము.

కంద శ్రీదళ బంధము

-మంత్రవాది



కంద శ్రీదళ బంధము

కం. శివుఁడే కాచును జనులను
శివుఁడే మృత్యువు నడఁచును సేమము గూర్చున్
శివుఁడే శుభకరుఁ డవనికి
శివుఁడే మార్గమును జూపి చింతలఁ దీర్చున్

బంధ కీలకం: శివుడే-4 పర్యాయములు ఆవృత్తిగా వచ్చును. కాడ నుండి ఎడమ, మధ్య, కుడి దళములను వరుసగా పఠింపవలెను.

కంద హల బంధము

-మంత్రవాది



కంద హల బంధము

కం. కరి హరి! హరి! అని పిలువఁగ

హరి మకరిని ద్రుంచి ప్రోచె నత్తరి, నటులన్

నరుఁడుఁ దలఁచినంతనె గన

నరుఁగిడి యఘముల నణచును నవనిని కరుణన్

బంధ కీలకం: రి-2; గ-2; న-2 పర్యాయములు ఆవృత్తములుగా వచ్చును. పైనుంచి హల భాగము క్రింది వైపుకు తదుపరి కాడి వైపునకు పఠింపవలెను.

కంద సూర్య రథ బంధము

-మంత్రవాది



కంద సూర్య రథ బంధము - 'శ్రీశ! పదమున్ నేవిడువన్'

కం. శ్రీ కేశవ! లక్ష్మీపతి!
మా కష్టమ్ముల్ దహింప మాన్య! నిరతమున్
నీకై సన్నుతి సల్పన్
నే కోరంగ నుతివిను నే నిఁడు ద్రోవన్

బంధ కీలకం: పైనుంచి క్రిందికి (ఎడమ నుండి కుడి వైపునకు) పఠింపవలెను.

'శ్రీశ పదమున్ నే విడువన్' వాక్య గర్భితము.

సీస రథ బంధము

-మంత్రవాది



సీస రథ బంధము-'శ్రీశా! శ్రీరామ జయరామ జయము నిదర సతమ్ము'

సీ. శ్రీవశా! పావన! శ్రీధరా! కరివరా!-కావుమ! శ్రీహరి కమల నయన!
ధరణిజ కుజపతి! తమమును గూల్చుమ!-సందియ మేలనో నందజాత!
రవికుల వీర! రా! రాజీవ! వేడంగ-వినతుల శ్రుతులను బ్రేమఁ గొనుమ!
రఘునాథ! కరుణతో రక్షింపుమ! విజయ-రామ! రా! రవితేజ! రహిని యొసఁగ
గీ. రాయ సుచరిత! మునివంద్య! రామచంద్ర!-గములుకొనియె నఘములిట కరిని గనిన
విధముగా నీ వడఁగఁ జేయ విధిగ రార!-ధీర! బ్రోవంగ సద్గుణాతీత! మమ్ము

బంధ కీలకం: పైనుంచి క్రిందికి (ఎడమ నుండి కుడివైపునకు) పఠింపవలెను. 'శ్రీశా శ్రీరామ జయ రామ జయము నిదర సతమ్ము' వాక్య గర్భితము.

తేటగీతి రథ బంధము

-మంత్రవాది



తేటగీతి రథ బంధము - 'శ్రీహరివాసము సేమ మిడును'

తే.గీ. శ్రీశ! హరివర! రిపుహర! శ్రీనివాసు
సతము ధైర్య మొసఁగునయ్య! సారనేత్రు
మోముఁ జూడఁగ వితతము సేమ మొనరు
విమల సత్యమిది గనుఁడు విశ్వ జనుని

బంధ కీలకం: పైనుంచి క్రిందికి (ఎడమ నుండి కుడి వైపునకు) పఠింపవలెను. 'శ్రీహరి నామము సేమ మిడును' వాక్య గర్భితము.

ఉత్పలమాల వృత్త డిండిమ బంధము

-మంత్రవాది



ఉత్పలమాల డిండిమ బంధము - 'శ్రీరామ దయఁ బ్రోవరా! వాసుదేవ!'

ఉ. శ్రీవర! శ్రీకరా! సతము సేమము గూర్చుచు నో దయాకరా!
కావుమ! మా యఘంబులిటఁ గాట్పడ బ్రోవుమ! త్రోవఁ జూపగన్
పావనరామ! చేకొనుమ! వాసిగఁ బూజల వామనోత్తమా!
దేవ! సుశోభిలంగ భువిఁ దేవెరిఁ గూడి వసింపవే హరీ!

బంధ కీలకం: కుడి నుండి ఎడమవైపునకు పఠింపవలెను. 'శ్రీరామ దయఁ బ్రోవరా వాసుదేవ!' వాక్య గర్భితము.

సీస కౌస్తుభ బంధము

-మంత్రవాది



సీస కౌస్తుభ బంధము-'శ్రీశా! శ్రీరామ జయరామ జయము నిడర సతమ్ము'

సీ. శ్రీవశా! పావన! శ్రీధరా! కరివరా!-కావుమ! శ్రీహరి కమల నయన!
ధరణిజ కుజపతి! తమమును గూల్చుమ!-సందియ మేలనో నందజాత!
రవికుల వీర! రా! రాజీవ! వేడంగ-వినతుల శ్రుతులను బ్రేమఁ గొనుమ!
రఘునాథ! కరుణతో రక్షింపుమ! విజయ-రామ! రా! రవితేజ! రహిని యొసఁగ

గీ. రాయ సుచరిత! మునివంద్య! రామచంద్ర!-గములుకొనియె నఘములిట కరిని గనిన
విధముగా నీ వడఁగఁ జేయ విధిగ రార!-ధీర! బ్రోవంగ సద్గుణాతీత! మమ్ము

బంధ కీలకం: పైనుంచి క్రిందికి (ఎడమ నుండి కుడి వైపునకు) పఠింపలెను. 'శ్రీశా శ్రీరామ జయ రామ జయము నిడర సతమ్ము' వాక్య గర్భితము.

కమలాకర వృత్త సుదర్శన చక్ర బంధము

-మంత్రవాది



కమలాకర వృత్త సుదర్శన చక్ర బంధము

కన నెల్లరను మురారి జగమ్మును గాచున్
జనులా! కనుమ! మురారిని సారస నేత్రున్
మనముఁ దలఁప మురారిని మాన్యత తోడన్
వనమాలియగు మురారియె వచ్చి భరించున్

బంధ కీలకం: కేంద్రములోని 'మురారి' 4 పర్యాయములు ఆవృత్తి. 'గోపీజన వల్లభాయ' పద్యమునకు సంబంధము లేదు

భుజంగప్రయాత వృత్త బ్రహ్మమండల

బంధము -మంత్రవాది



భుజంగ ప్రయాత వృత్త బ్రహ్మ మండల బంధము

సురావేశ! వేరా! సుశోభా! స్మరింతున్

వరా! శ్రీశ! శ్రీరావ! భాసా! భజింతున్

ధరాధీశ! ధీరా! ధధర్మా! యజింతున్

భరా! ఈశ! ఈరా! భవంబున్ దరింతున్

ధధర్మా=ధర్మమును ధరించినవాఁడు

బంధ కీలకం: కేంద్రములోని శ-4; రా-2; వే-2; రా-2; శ్రీ-2; రా-2; ధీ-2; రా-2; ఈ-2; పర్యాయములు ఆవృత్తిగా ఉపయోగపడుతుంది. సూచికల ప్రకారం పఠింపవలెను.

తేటగీతిమాలిక వృషభశకట చక్ర బంధము

-మంత్రవాది



తేటగీతి మాలికా వృషభ శకట చక్ర బంధము

తే.గీ. కనుమ! సురవర! రవికుల గణుత! మకరి
కరిని కరకర రవమిడి కలుచఁబొదువఁ
గరుణఁ గరి తొర రమణము నరసితివట
వరద! కరివర! రమణుఁడ! సురలు పొగడ
మదన! శుభకర! రహినిడు ముదముఁ గలుఁగ
నరయ సిరిధర! రయమున నరుగిడుమయ!
సుగత! గిరిధర! రసమయ జగతిని గన
సతము రఘువర! రమనుత నతులఁ గొనుమ!

బంధ కీలకం: కేంద్రములోని 'ర' 8 పర్యాయములు ఆవృత్తిగా ఉపయోగపడుతుంది. సంఖ్యల ననుసరించి వరుసగా పఠింపవలెను.

కంద ముక్తాహార బంధము

-మంత్రవాది



కంద హార బంధము

కం. హరి పదములు పావనముల్
సురలకు సతతము ఘనమగు శుభ సేవనముల్
నరులకు నిల జీవనముల్
సరగున సిరుల నొసఁగెడు సుచల శ్రీవనముల్

బంధ కీలకం: పతకములోని 'వనముల్' 4 పర్యాయములు ఆవృత్తిగా వచ్చును. పైనుంచి క్రిందికి (ఎడమ నుంచి కుడివైపునకు) పఠింపవలెను.

ఇంద్రవజ్ర వృత్త బంధూక స్వస్తికా బంధము

-మంత్రవాది



ఇంద్రవజ్ర వృత్త బంధూక స్వస్తికా బంధము

రామా! సదా దాసుఁడరా! వరా! రా
రా! మాన్య! శ్రీ శ్రీధవ! రావ! మా శ్రీ
శ్రీమేధ! రారా! ధ్రువ! శ్రీముఖా! శ్రీ
శ్రీమంతువై వైళముఁ జీడఁ దీరా!

బంధ కీలకం: రా-2; దా-2; డ-2; వ-2; రా-2; శ్రీ-2; వ-2; శ్రీ-2; రా-2; ము-2; శ్రీ-2; వై-2 పర్యాయములు ఆవృత్తిగా వచ్చును. సూచికల ననుసరించి పఠింపవలెను.

సావిత్రీవృత్త శ్రీవిష్ణుపాద బంధము

-మంత్రవాది



సావిత్రీ వృత్త విష్ణుపాద బంధము

రావా! రామా! బ్రోవన్
నీవే దిక్కంటిన్ రా!
రావేలా? ఓ ధీరా!
దేవా! విశ్వాధారా!

బంధ కీలకం: పాదముల మధ్య యున్న 'రా' రెండు పర్యాయములు ఆవృత్తిగా వచ్చును. ముందు కుడి పాదెము-వ్రేళ్ళు తరువాత ఎడమ పాదము-వ్రేళ్ళు పఠింప వలెను. 'ఓం నమోనారాయణాయ' పద్యమునకు సంభంధము లేదు.

అశ్వగతి వృత్త చతురంగ బంధము

-మంత్రవాది

నీ 1	ర్వ 30	గ 9	మొ 20	ద 3	డ 24	త్య 11	యా 26
నో 16	ద 19	ప 2	తీ 29	ని 10	ర్తి 27	స 4	వా 23
గ 31	క్తి 8	యా 17	ల్వ 14	క్కు 21	ధి 6	వె 25	ము 12
ప 18	గ 15	దే 32	భ 7	ని 28	గొ 13	ల 22	న్ని 5
పా 33	య 62	రి 41	మే 52	వ 35	వు 56	ర 43	ఓ 58
లే 48	ర 51	ప 34	నీ 61	భా 42	రి 59	శ 36	కా 55
గ 63	త్త 40	నో 49	ర్వ 46	శ్వ 53	న 38	మ 57	ము 44
ప 50	గ 47	రా 64	ని 39	మి 60	నో 45	ర 54	మ్ము 37

అశ్వగతి వృత్త చతురంగ బంధము

నీ పద సన్నిధిఁ భక్తిగ నిత్యముఁ గొల్వఁగ నో
యాపద మ్రొక్కుల వాఁడవె! ఆర్తిని తీర్వగదే!
పాప వశమ్మున నిత్తరి భారము నోర్వఁగ లే
నో పరమేశ్వర! కావుమ! ఓరిమి నీయఁగ రా!

బంధ కీలకం: చతురంగమున అశ్వ సంచార మెవ్విధిగనో, అదే రీతిగా ఈ చిత్ర బంధము కూర్పు చేయవలెను. సంఖ్యల ననుసరించి పఠింపవలెను.

రుగ్మవతీ వృత్త అష్టదళ పద్మబంధము

-మంత్రవాది



రుగ్మవతీ వృత్త అష్టదళ పద్మ బంధము

రా! రఘువీరా! రామ సుధీరా!

రార! సువీరా! రా! ఘనసారా!

రా! రమణా! రా! రామ కిశోరా!

రా! రణశూరా! రాఘవ! రారా!

బంధ కీలకం: కేంద్రములోని 'రా' 8 పర్యాయములు ఆవృత్తిగా వచ్చును. తూర్పు దళమునుంచి గడియారపు గమనము వలె పఠింప వలెను.

చిత్రపద వృత్త మురజా బంధము

-మంత్రవాది

భా 1	ర 10	ము 3	వీ 12	ర్వ 5	ను 14	నై 7	న్నే 16
కో 17	ర 2	గ 19	నో 4	ద్మ 21	గ 6	నా 23	తిన్ 8
వా 9	రి 26	క 11	చూ 28	డ 13	ము 30	ని 15	వా 32
దా 25	ర 18	ని 27	ప 20	పు 29	జ 22	దే 31	భా 24

చిత్రపద వృత్త మురజా బంధము

భారము నోర్వఁగ నైతిన్

వారక వీడను నిన్నే

కోరఁగ పద్మజనాభా!

దారిని చూపుము దేవా!

బంధ కీలకం: సూచించిన సంఖ్యల ననుసరించి కూర్చ బడినది. కనుక ఆ విధముగా పఠింప వలెను.

అశ్వగతి వృత్త ఖడ్గ బంధము

-మంత్రవాది



అశ్వగతి వృత్త ఖడ్గ బంధము

నాఋకొనంగను బూజల నందము నొంది సభా
భారతులున్ గని మెచ్చఁగ పావని! భా గమనా!
నారద మాతృక! విద్యల నాయకి మ్రొక్కెద నా
నారుచిరార్థ పదంబుల నమ్రతతో జననీ!

బంధ కీలకం: నా-5; భా-2 పర్యాములు ఆవృత్తిగా వచ్చును. ఖడ్గ కుడి భాగమునుంచి క్రింది వైపునకు మరల క్రింది నుంచి ఎడమ భాగము పైకి పఠింపవలెను.

ప్రభాత వృత్త తిరునామ బంధము

-మంత్రవాది



ప్రభాత వృత్త తిరునామ బంధము

హరి హరి! యనగా నతండే కదా!

హరి పదములు మోహముం ద్రుంచునా

హరి పదముల నిత్యముం దల్వరే!

హరి హరి! యనగా నతండే కదా!

బంధ కీలకం: 'హరి' 6 పర్యాయములు ఆవృత్తిగా వచ్చును. ఒకటవ పాదమే మరల నాల్గవ పాదముగా వచ్చును.

ఉత్కళిక/సరోజ వృత్త ద్విచతుష్క వృత్త

బంధము

-మంత్రవాది



ఉత్కళిక/సరోజ వృత్త ద్విచతుష్క వృత్త బంధము

శ్రీహరా! దయఁ జూపరా!

ఓ హరా! గతి నాఁచరా!

శ్రీహరా! భయ మాపరా!

ఓ హరా! నుతిఁ బూంచరా!

బంధ కీలకం: శ్రీ-2 పర్యాయములు ఆవృత్తిగా వచ్చును. 8 కోణముల లోని అక్షరముల తో వృత్తములోని బాహ్యాక్షరములను, తదుపరి కోణములలోని అక్షరము లతో వృత్తములోని అంతరాక్షరములను పఠింపవలెను.

కంద సింహాసన బంధము

-మంత్రవాది



కంద సింహాసన బంధము - 'శ్రీ దత్తకు జేజేలు'

కం. శ్రీపాదములకు నుత్తమ
మౌ పదములు కురియింప మది జే యనఁగన్
పాపముఁ బారం జేయును
తాపము సరఁగున సడలును దత్తుని కొల్వన్

బంధ కీలకం: పై నుంచి క్రిందికి(ఎడమ నుంచి కుడవైపునకు) పఠింపవలెను.

'శ్రీదత్తకు జేజేలు' వాక్య గర్భితము.

కంద యుగళ నాగ బంధము

-మంత్రవాది



కంద యుగళ నాగ బంధము

కం. హరి చరణములను సతమును
మరువక తలచిన వెతలను మడఁగునటులఁ జే
యు రిపుహరి కరుణను కనడె
హరిహరి యనఁగఁ గరి నరసెనట నరహరియే

బంధ కీలకం: రి-2; ము-2; త-2; క-2; రి-2; న-2 పర్యాయములు ఆవృత్తిగా వచ్చును.

మొదటి రెండు పాదములూ కుడి వైపు నాగము శిరము నుండి తోక వరకు, తరువాత రెండు పాదములూ ఎడమ నాగము శిరము నుండి తోక వరకు కూర్ప బడినవి. అవ్విధినే పఠింపవలెను.

ఉత్పలమాలా వృత్త తాళవృంత బంధము

-మంత్రవాది



ఉత్పలమాల చామర బంధము

ఉ. దేవికి, చక్రపాణి సతి దేవికి, దివ్య సుగాత్రి యా మహా
దేవికి, దుఃఖ సంహరిణి దేవికి, సంపదలిచ్చి కాచు శ్రీ
దేవికి, భక్తితో భువిజ దేవికి యర్చనఁ జేయఁగా సదా
దేవికి సల్పెదన్ నుతులఁ దేవళమందున దేవ దేవికిన్

బంధ కీలకం: కేంద్రములోని 'దేవికి/న్' 8 పర్యాయములు ఆవృత్తిగా వచ్చును.
ఎడమనుంచి కుడివైపునకు వరుసగా పఠించి, తదుపరి క్రింది కాడ నుంచి పైకి కేంద్రము వరకు పఠింపవలెను.

కంద కాంచీ బంధము

-మంత్రవాది



కంద కాంచీ బంధము

కం. హరి యని పిలిచిన హరుఁడును
హర యని తలచిన సిరిధరుఁ డరుసముఁ బొందున్
హర యని వగచిన నజుఁడును
హరి యని యఱచిన శశిధరుఁ డరుసముఁ గాచున్

బంధ కీలకం: హరి-2; హర-2; యని-4; చిన-4; డును-2; సము-2 పర్యాయములు ఆవృత్తిగా వచ్చును. పైనున్న పదములతో మధ్య యున్న పదములతో అనుసంధానము చేసుకొనుచు పైవైపు, క్రింది వైపు నున్న పదములను కలుపు కొనుచూ పఠింప వలెను.

తేటగీతి ధనుర్బాణ బంధము

-మంత్రవాది



తేటగీతి ధనుర్బాణ బంధము

తే.గీ. శ్రీమనోహర! అర్చింప శ్రీశ! నిన్ను
వేడుచుంటిని బ్రోవఁగ వేఁగ రావ!
వేల సన్నుతులంగొన వీర రామ!
మత్తహారి! ఓ రాఘవ! మాన్య చరిత!

బంధ కీలకం: మ-3; వ-2 పర్యాయములు ఆవృత్తిగా వచ్చును. బాణము క్రింది వైపు నుండి కుడివైపునకు మరలి, ధనుస్సు పైవైపునకు వెళ్లి, ఎడమ వైపునకు మరలి, తదుపరి ఎడమ నుండి కుడివైపునకు మరలుచు బాణము పైవైపునకు వెళ్లు క్రమమున పఠింపవలెను.

అచల వృత్త గదా బంధము

-మంత్రవాది



అచలవృత్త గదా బంధము

సురనుత! నుతి గొని

వరమిడు నగధర!

సురవర! మురహర!

నరవర! శరధర!

బంధ కీలకం: క్రింది నుండి పైకి పఠించుచు, కేంద్రములోని 'ర' తో అనుసంధానము చేసుకునుచు మిగిలిన అక్షరములను పఠింపవలెను. కేంద్రములోని 'ర' 9 పర్యాయములు ఆవృత్తిగా వచ్చును.

అచల వృత్త గోమూత్రికా బంధము

-మంత్రవాది



అచల గోమూత్రికా బంధము

గిరిధర తలపిడి

సరి నిను గొలిచెద

విరిసరముల నిడి

మరి నిను దలిచెద

బంధ కీలకం: మధ్య వరుసలో ఉన్న అక్షరములతో పై వరుసలోనివి ముందు తదుపరి క్రింది వరుసలోనివి అనుసంధానము చేసుకొనుచు పఠింప వలెను.

త్రిపద గోమూత్రికా బంధము

-మంత్రవాది



త్రిపద గోమూత్రికా బంధము

సారస మధు సుధల గెరలు సంపదె
వారస రసమయ సుజల
ధార నొసంగదె! ధీర!

బంధ కీలకం: మధ్య వరుసలో ఉన్న అక్షరములతో పై వరుసలోనివి ముందు తదుపరి క్రింది వరుసలోనివి అనుసంధానము చేసుకొనుచు పఠింప వలెను. "వారస" లోని వార వరకూ పై వానితోనే అనుసంధానము చేసుకొన వలెను. 'స' నుండి క్రింది వరుస తో అనుసంధానము చేయవలెను.

త్రిపద గోమూత్రికా బంధము

-మంత్రవాది



త్రిపద గోమూత్రికా బంధము

భాగవతము తమము నెగచి సంపద

వేగముగ సతము తపము

భోగమొసంగద! చేగ

చేగ=సారము;శక్తి; ధైర్యము

బంధ కీలకం: మధ్య వరుసలో ఉన్న అక్షరములతో పై వరుసలోనివి ముందు తదుపరి క్రింది వరుసలోనివి అనుసంధానము చేసుకొనుచు పఠింప వలెను.

"వేగము" లోని 'వేగ' వరకూ పై వానితోనే అనుసంధానము చేసుకొన వలెను. 'ము' నుండి క్రింది వరుస తో అనుసంధానము చేయవలెను.

కంద నవాంబుజ బంధము

-మంత్రవాది



కంద నవాంబుజ బంధము

కం. సారస నాభుడ! బ్రోవుమ!
ధీరా! వరిమన్ శుభకర దేవా ప్రవణా!
కోరఁగ నో శుభకర! దే
వేరి రమానాథ! శౌరి పేరిమి సరసా!

ప్రవణుఁడు=వరదుఁడు; సమర్థుఁడు; ప్రాజ్ఞుఁడు; దక్షుఁడు

బంధ కీలకం: 'సారస' నుండి ప్రారంభమై 'సరసా' గా పూర్తి యగును. వ-2; శు-2; రి-2; ర-2 పర్యాయములు ఆవృత్తిగా వచ్చును.

కంద నవాంబుజ బంధము

-మంత్రవాది



కంద నవాంబుజ బంధము

కం. రామ! అవనిపై యడరన్

రామాయని నే పిలువఁగ రారా దయతో

ప్రేమఁగ నే పిలువఁగ రా

రామా! నిమయమ్ము కాదు రాఘవ! అమరా!

బంధ కీలకం: "రామ! అవనిపై" లోని 'రామ అ' - 'అమరా' పద్యము పూర్తి యగును.

య-2; మ-2; పి-2; రా-2; ని-2 పర్యాయములు ఆవృత్తిగా వచ్చును.

అచల వృత్త బాణ బంధము

-మంత్రవాది



అచల వృత్త బాణ బంధము

సరగున నణచుమ!
సురవర! రవమిడి
'కరొన' క్రిమి నడఁచ
తొర గతిని గనుమ!

తొర=ఆపద

బంధ కీలకం: బాణము మధ్య భాగము నుండి ముందు వైపునకు పఠించుచు మరల మధ్య భాగము నుండి చివరివరకు పఠించి ముగింపవలెను.

వ-2; న-2; గ-2 పర్యాయములు ఆవృత్తిగా వచ్చును.

కంద సప్తదళ బంధము

రచన:పోతనార్య; పో.భా. స్క.2, ప.65 కూర్పు-మంత్రవాది



పోతనామాత్యుని భాగవతము లోని 2స్క.65 పద్యము

కంద సప్తదళ బంధము

కం. శ్రీపతియు యజ్ఞపతియుఁ బ్ర
జాపతియున్ బుద్ధిపతియు, జగదధి పతియున్
భూపతియు, యాదవ శ్రే
ణీ పతియున్ గతియునైన నిపుణు భజింతున్

బంధ కీలకం: కేంద్రములోని 'పతియు/న్' 7 పర్యాయములు ఆవృత్తిగా వచ్చును. తూర్పు దళము నుండి గడియారపు గమనము వలె పఠించి, తదుపరి తూర్పు దళముపై వృత్త గడియందు గల 'గ' తో మరల గడియారపు గమనము వలె పఠింపవలెను.

ఉత్పలమాలా వృత్త ధారాపాత్ర బంధము

రచన:పోతనార్య; పో.భా. భారతీస్తుతి, కూర్పు-మంత్రవాది



ఉత్పలమాల ధారాపాత్ర బంధము

ఉ. క్షోణితలంబునన్ నుదురు శోకఁగ మ్రొక్కి నుతింతు సైకత
శ్రోణికిఁ జంచరీక చయ సుందర వేణికి, రక్షితామర
శ్రేణికిఁ దోయజాత భవ చిత్త వశీకరణైక వాణికిన్
వాణికి నక్షదామ శుక వారిజ పుస్తక రమ్య పాణికిన్

బంధ కీలకం: 'ణికి/న్' 6 పర్యాయములు ఆవృత్తిగా వచ్చును. బాణము గుర్తుల ననుసరించి పఠింపవలెను.

ఉత్పలమాలా వృత్త తాళవృంత బంధము

రచన:పోతనార్య; పో.భా. స్క.1, ప.5, కూర్పు-మంత్రవాది



ఉత్పలమాల తాళవృంత బంధము

ఉ. ఆదర మొప్ప మ్రొక్కిడుదు నద్రి సుతా హృదయానురాగ సం
పాదికి, దోష భేదికిఁ బ్రసన్న వినోదికి, విఘ్నవల్లికా
చ్ఛేదికి, మంజువాదికి నశేష జగజ్జన నంద వేదికిన్
మోదక ఖాదికిన్ సమద మూషక సాదికి సుప్రసాదికిన్

బంధ కీలకం: మొదట వృత్తములోని అక్షరములు గడియారపు గమనము వలె పఠించి, పడమర నుంచి పైకి, ఇలా మరల గడియారపు గమనము వలె పఠింప వలెను. కేంద్రములోని 'దికి/న్' 9 పర్యాయములు ఆవృత్తిగా వచ్చును.

కంద పుష్ప బంధము

రచన:పోతనార్య; పో.భా. స్క.6, ప.34, కూర్పు-మంత్రవాది



కంద పుష్ప బంధము

కం. గుణికి, సమాశ్రిత చింతా
మణికి, మహేంద్రాది దివిజ మండల చూడా
మణికిఁ బ్రకల్పిత శయ్యా
ఫణికి, నురోభాగ కౌస్తుభ ప్రియ మణికిన్

బంధ కీలకం: తొడిమ యందున్న 'ణికి/న్' 5 పర్యాయములు ఆవృత్తిగా వచ్చును. ఎడమ దళము నుండి 'ణికి/న్' అనుసంధానము చేసుకొని గడియారపు గమనము వలె పఠింపవలెను.

ఉత్పలమాలా వృత్త అష్టదళ పద్మ బంధము

రచన:పోతనార్య: పో.భా. స్క.1, ప.32, కూర్పు-మంత్రవాది



ఉత్పలమాల అష్టదళ పద్మ బంధము

ఉ. న్యాయికి, భూసురేంద్రమృత నందన దాయికి, రుక్మిణీ మన
స్స్థాయికి, భూత సమ్మద విధాయికి, సాధు జనానురాగ సం
ధాయికిఁ బీతవస్త్ర పరిధాయికిఁ బద్మ భవాండ భాండ ని
ర్మాయికి, గోపికానివహ మందిర యాయికి, శేషశాయికిన్

బంధ కీలకం: కేంద్రములోని 'యికి/న్' 9 పర్యాయములు ఆవృత్తిగా వచ్చును. తూర్పు నుంచి వెలుపల నున్న వృత్తములలోని అక్షరములను 'యికి/న్' తో అను సంధానము చేసుకొనుచూ గడియారపు గమనము వలె పఠింప వలెను.

కందాంబుజ బంధము

రచన:పోతనార్య; పో.భా. స్క.6, ప.32, కూర్పు-మంత్రవాది



కందాంబుజ బంధము

కం. శ్రీపతికి మత్పతికి నుత
గోపతికిఁ ద్రిలోక పతికి గురుజన బుధ సం
తాప నివారణ మతికిని
బ్రాపిత సనకాది తతికి బహుతర ధృతికిన్

బంధ కీలకం: తొడిమకి ఆనుకొని యున్న దళము నందు 'తికి/ని/న్' 7 పర్యాయములు ఆవృత్తిగా వచ్చును. ఎడమ రెక్క నుండి 'తికి/ని/న్' అనుసంధానము చేసుకొని గడియారపు గమనము వలె పఠింపవలెను.

ఉత్పలమాలా వృత్త నవదళ పద్మ బంధము

రచన:పోతనార్య; పో.భా. స్క.1, ప.30, కూర్పు-మంత్రవాది



ఉత్పలమాల నవదళ బంధము

ఉ. శీలికి, నీతిశాలికి, వశీకృత శూలికి, బాణ హస్త ని
ర్మూలికి, ఘోర నీరద విముక్త శిలాహత గోప గోపికా
పాలికి, వర్ణధర్మ పరిపాలికి, నర్జున భూజయుగ్మ సం
చాలికి, మాలికిన్, విపుల చక్ర నిరుద్ధ మరీచి మాలికిన్

బంధ కీలకం: కేంద్రములోని 'లికి/న్' 9 పర్యాయములు ఆవృత్తిగా వచ్చును. పైనుంచి గడియారపు గమనము వలె 'లికి/న్' అనుసంధానము చేసికొనుచు పఠింపవలెను.

కంద హల బంధము

రచన:పోతనార్య; పో.భా. స్క.1-1- ప.13, కూర్పు-మంత్రవాది



కంద హల బంధము

కం. విష్ణు కథారతుఁడగు నరు
విష్ణుకథల్ చెప్పు నరుని వినుచుండు నరున్
విష్ణుకథా సంప్రశ్నము
విష్ణుపదీ జలము భంగి విమలులఁ జేయున్

బంధ కీలకం: 'విష్ణు' 4 పర్యాయములు ఆవృత్తిగా వచ్చును. బాణపు గుర్తుల ననుసరించి పఠింపవలెను.

కంద చతుర్దళ బంధము

రచన:పోతనార్య: పో.భా. స్క.11- ప.15, కూర్పు-మంత్రవాది



కంద చతుర్దళ బంధము

కం. తరణంబులు భవజలధికి
హరణంబులు దురితలతల కాగమముల కా
భరణంబు లార్తజనులకు
శరణంబులు, నీదు దివ్య చరణంబులిలన్

బంధ కీలకం: కేంద్రములోని 'రణంబు' 4 పర్యాయములు ఆవృత్తిగా వచ్చును. నాల్గు విదిక్కులలోని అక్షరములను 'రణంబు' తో అనుసంధానము చేసికొనుచు నాలుగు దళములను పఠింపచలెను. ఈశాన్యములోని 'త' నుండి ప్రారంభింపవలెను

సీస అంబుజ బంధము

రచన:పోతనార్య; పో.భా. స్క.6, ప.11, కూర్పు-మంత్రవాది



సీస అంబుజ బంధము

సీ. బ్రహ్మ హత్యానేక పాపాటవుల కగ్ని-కీలలు హరినామ కీర్తనములు
గురుతల్ప కల్మష క్రూర సర్పములకు-గేకులు హరినామ కీర్తనములు
తపనీయచౌర్య సంతమసంబునకు సూర్య-కిరణముల్ హరినామ కీర్తనములు
మధుపాన కిల్బిష మదనాగ నమితికి-కేసరుల్ హరినామ కీర్తనములు
గీ. మహిత యోగోగ్ర నిత్యసమాధి విధుల-నలరు బ్రహ్మాది సురులకు నందరాని
భూరి నిర్వాణ సామ్రాజ్య భోగభాగ్య-ఖేలనంబులు హరినామ కీర్తనములు

బంధ కీలకం: 'హరినామ కీర్తనములు' 5 పర్యాయములు ఆవృత్తిగా వచ్చును. ఎడమ నుంచి కుడివైపుకు నాల్గు దళములలో సీసము; 5,6 దళములో ఎత్తు గీతి బంధింప బడినది.

కంద దీపికా బంధము

రచన:పోతనార్య; పో.భా.రుక్మిణీ కల్యాణము,కూర్పు-మంత్రవాది



కంద దీపికా బంధము

కం. భూషణములు సెవులకు బుధ
తోషణములనేక జన్మ దురితౌఘ విని
శ్శోషణములు మంగళతర
ఘోషణములు గరుడగమను గుణ భాషణముల్

బంధ కీలకం: 'షణములు/ల/ల్' 5 పర్యాయములు ఆవృత్తిగా వచ్చును. భూ, తో, శ్శో, ఘో, భా లతో అనుసంధానము చేసుకొనుచు దీపపు కుంది ఎడమ నుంచి కుడివైపునకు పఠింపవలెను.

కంద పుష్ప బంధము

రచన:పోతనార్య: పో.భా. స్క.6, ప.33, కూర్పు-మంత్రవాది



కంద పుష్ప బంధము

కం. హరికి గురు కలుష కుంజర
హరికి బలాభీల హరికి సంతస్థ్సిత గ
హ్వారికి నరహరికి రక్షిత
కరికిఁ గరాగ్రస్థ గిరికి ఘనతర కిరికిన్

బంధ కీలకం: తొడిమ యందున్న 'రికి/న్' 8 పర్యాయములు ఆవృత్తిగా వచ్చును. ఎడమ రెక్క నుండి 'రికి/న్' అనుసంధానము చేసుకొని గడియారపు గమనము వలె పఠింపవలెను.

కంద పుష్ప బంధము

రచన:పోతనార్య; పో.భా. స్క.7, ప.340, కూర్పు-మంత్రవాది



కంద పుష్ప బంధము

కం. హరికిం బట్టపు దేవివి
హరి సేవా నిపుణమతివి హరి గతివి సదా
హరి రతివి నీవు చని నర
హరి రోషము డింపవమ్మ! హరివర మధ్యా!

బంధ కీలకం: కేంద్రములోని 'హరి' 6 పర్యాయములు ఆవృత్తిగా వచ్చును. కేంద్రము నందలి 'హరి' తో అనుసంధానము చేసుకొనుచు తూర్పు దళము నుంచి గడియారపు గమనము వలె పఠింపవలెను.

ఉత్పలమాలా వృత్త తాళవృంత బంధము

రచన:పోతనార్య: పో.భా. స్క.1, ప.10, కూర్పు-మంత్రవాది



ఉత్పలమాల తాళవృంత బంధము

ఉ. అమ్మలఁ గన్న యమ్మ ముగురమ్మల మూలపుటమ్మ, చాలఁ బె
ద్దమ్మ, సురారులమ్మ కడుపాఱడి పుచ్చిన యమ్మ, తన్ను లో
నమ్మిన వేల్పుటమ్మల మనమ్ముల నుండెడి యమ్మ, దుర్గ, మా
యమ్మ, కృపాబ్ధి యిచ్చుత మహత్త్వ కవిత్వ పటుత్వ సంపదల్

బంధ కీలకం: కేంద్రము నందలి 'మ్మ' 7 పర్యాయములు ఆవృత్తిగా వచ్చును.విసిని కర్ర కుడివైపు నుండి ఎడమవైపునకు గడియార గమనమునకు వ్యతిరేకముగా పఠించుచు చివరకు కాడ తో పరిసమాప్తి చేయవలెను.

చంద్రకళా వృత్త గోపుర బంధము

-మంత్రవాది



చంద్రకళావృత్త గోపుర బంధము

శ్రీహరి యని వేడుచు నిచ్చన్ సేవలఁ గూర్చి నుతింపఁగా
దేహమున్ వసియించెడు పాపాధీనములెల్ల నశింపఁగన్
గేహమందు సిరుల్ నడయాడన్ కేశవుడే భువిఁగాచు సం
దేహమే వలదో నరులారా! తీరుఁగ నెంచి భజింపరే

బంధ కీలకం: పైనుంచి క్రిందికి(ఎడమనుంచి కుడికి...మరల కుడి నుంచి ఎడమవైపునకు... మరల ఎడమ నుంచి కుడివైపునకు పఠింపవలెను.

చంపకమాలా వృత్త నాగ బంధము

-మంత్రవాది



చంపకమాల నాగ బంధము

చం. శరణు హరీశ! శౌరి! ధర! సార శుభప్రద! దేహ పాప సం
హర! నయగార కారణ! సురాసుర వర్ణ్య! శరీరతా భయా
హర! అహమాపహార! మహదాహ మహత్తర శ్రీహరీ! వరా!
సిరి వరమే! దయారస! శశీశగ! పద్మ పరాయణా హరీ!

శశీశ=చంద్రునికి ప్రభువు(శివుఁడు); గ=జయముఁ గూర్చు వాఁడు

బంధ కీలకం: దీనికే శేషబంధమని పేరు కలదు. సర్పము శిరస్సు నుంచి పఠింపవలెను. 24 అక్షరములు ఆవృత్తిగా వచ్చును.(84-24=60)

కంద దీపికా బంధము

-మంత్రవాది



కంద దీపికా బంధము

కం. హరిని నుతింపని నోరును
హరుని బిలువనట్టి మనుజు డాచిన నోరున్
నిరతము బొంకెడు నోరును
పరఁగు ముఱుఁగు కాల్వఁ బోలి వర్ధిలు పుడమిన్

బంధ కీలకం: 'నోరు/ను/న్' 3 పర్యాయములు ఆవృత్తిగా వచ్చును. దీప జ్వాల లోని మూడు భాగములలో ఎడమ భాగమును క్రింది వైపునకు 'నోరు/ను/న్' కు అనుసంధానము చేసికొనుచు ప్రమిద యొక్క పై భాగము తదుపరి క్రింది భాగము పఠింపవలెను.

తేటగీతి షట్పది షడ్దళ బంధము

-మంత్రవాది



తేటగీతి షట్పది షడ్దళ బంధము

తే.గీ. మూడు కాలములును జేయు పూజ పూజ

శ్రీహరిని చూచి శ్లోకించు జిహ్వ జిహ్వ

పరము నొసఁగెడు శ్రీకృష్ణ భక్తి భక్తి

వ్రతముతో హరి స్మరణమ్మె రక్ష రక్ష

కూడి సల్ప హరి జపము కోటి కోటి

శౌరి కీర్తనె జగతికి శరణు శరణు

బంధ కీలకం: సూచీ సంఖ్యల ననుసరించి, బాణపు గుర్తుల ప్రకారం పఠింపవలెను.

తేటగీతి డమరుక బంధము

-మంత్రవాది



తేటగీతి డమరుక బంధము

తే.గీ. అవని బ్రోవఁగ శ్రీధరుఁడరఁగుఁ దెంచె
సతముఁ దల్చిన శ్రీహరి జనులఁ గాచు
కోరినంతనె శ్రీలను గూర్చు నతఁడు
మోక్షమిచ్చెడు శ్రీ కరములకు నుతులు

బంధ కీలకం: కేంద్రములోని 'శ్రీ' 4 పర్యాయములు ఆవృత్తిగా వచ్చును. ఎడమ నుంచి కుడివైపునకు 'శ్రీ' తో అనుసంధానము చేసికొనుచు నాలుగు పాదములు పఠింపవలెను.

తేటగీతి షట్పది హార బంధము

-మంత్రవాది



తేటగీతి షట్పది షట్దళ బంధము

తే.గీ. మూడు కాలములును జేయు పూజ పూజ
శ్రీహరిని చూచి శ్లోకించు జిహ్వ జిహ్వ
పరము నొసఁగెడు శ్రీకృష్ణ భక్తి భక్తి
వ్రతముతో హరి స్మరణమ్మె రక్ష రక్ష
కూడి సల్ప హరి జపము కోటి కోటి
శౌరి కీర్తనె జగతికి శరణు శరణు

బంధ కీలకం: సూచీ సంఖ్యల ననుసరించి, బాణపు గుర్తుల ప్రకారం పఠింపవలెను.

సీస చక్ర బంధము

-మంత్రవాది



సీస చక్రబంధము

సీ. శ్రీవర! మాధవ! శ్రీకాంత! రావేల?-శ్రీధవ! దైత్యారి! శ్రీవికాస!

శ్రీనిధి! రాజీవ! శ్రీశ! భక్తవరద!-శ్రీలక్ష్మి సేవిత! శ్రీశుభాంగ!

శ్రీసుర వందిత! శ్రీలోక బాంధవ!-శ్రీనాథ! వేదాంగ! శ్రీవరాహ!

శ్రీకర! బ్రోవర! శ్రీవత్స! శీఘ్రము-శ్రీల నొసంగను శ్రీనివాస!

తే.గీ. శ్రీనివాసా! తిరుమలేశ! శ్రీవరాంగ!-కలియుగమ్మున వేల్పువై కరుణఁ జూపి

చింత లన్నియుఁ దీర్పుమ! చిద్విలాస!-వేడుకొనుచుంటి నన్నేలు వేంకటేశ!

బంధ కీలకం: కేంద్రములోని శ్రీ 16 పర్యాయములు ఆవృత్తిగా వచ్చును. శ్రీ నుంచి 16 పుంజములను పఠింపవలెను. చక్రములోని తేటగీతి గడియార గమనము వలె పఠింపవలెను.

శత చిత్రమాలిక

(చిత్ర బంధ కవిత్వము)

రచన: మంత్రవాది వీర వెంకట సత్యనారాయణ